PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 242 | విజయవాడ, శనివారం 6 ఏప్రిల్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 6 April 2024 | Rs

మదర్సాల చట్టాన్ని ఎలా కొట్టివేస్తారు ?

- యుపి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే
- జులై 2వ వారంలో తిరిగి విచారణ

లోపలి పేజీలో..

ఉప్పల్‌లో 'సన్.. షైన్...'

6

- చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో హైదరాబాద్ గెలుపు

నిర్మానుష్యంగా ఉన్న విశాఖలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ రోడ్డు

'సూర్య' ప్రతాపం

- రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- నేడు 388 మండలాల్లో వడగాడ్పులు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సూర్యుని ప్రకోపానికి రికార్డు స్థాయికి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఏప్రిల్ మొదటివారం కూడా పూర్తి కాకముందే చాలా జిల్లాల్లో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతోంది. ఈ వేడి తీవ్రతకు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన వడగాడ్పులు వీస్తున్నాయి. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 253 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. శనివారం కూడా దాదాపు 388 మండలాల్లో ఈ వడగాడ్పుల ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శుక్రవారం నంద్యాలలో గరిష్టంగా 43.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కర్నూలులో 43.5, జంగమేశ్వరపురంలో 43, అనంతపురంలో 43, కడపలో 42.8, తునిలో 40.4, ఆరోగ్యవరంలో 40, విజయవాడ, అమరావతిలో 40 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాబోయే 48 గంటల్లో శ్రీకాకుళం జిల్లాలోని 26 మండలాలు, విజయనగరంలో 25, అనకాపల్లిలో 16, పార్వతీపురం మన్యంలో 15, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 9 మండలాల్లో, కాకినాడలో 13, అంబేద్కర్ కోనసీమలో 7, తూర్పుగోదావరిలో 16, ఏలూరులో 4, కృష్ణాలో 4, ఎన్‌టిఆర్‌లో 6, గుంటూరులో 14, పల్నాడు జిల్లాలోని 17 మండలాల్లో తీవ్రమైన వడగాడ్పులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

మరో మూడు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశం

రానున్న రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మూడు నుంచి నాలుగు డిగ్రీల అదనపు ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని వాతావరణశాఖ స్పష్టం చేసింది. విజయనగరం జిల్లా బొబ్బిలి, తెర్లాం, మన్యం జిల్లా పార్వతీపురం, పాలకొండ, సీతంపేట మండలాల్లో 46 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయి. దాచేపల్లి, బెల్లంకొండ, మాచవరం, చందర్లపాడు తదితర మండలాల్లో 45 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాలు ఆపండి

- ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి పిలుపు

జెనీవా : గాజాలో నెలల తరబడి సాగుతున్న యుద్ధం, విధ్వంసం, ప్రాణనష్టంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు, ఖండనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాలను తక్షణమే ఆపేయాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల సంస్థ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. గాజాలో సాగుతున్న యుద్ధ నేరాలకు ఇజ్రాయిల్‌ను బాధ్యురాలిని చేయాలని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పాలస్తీనియన్లపై హక్కుల ఉల్లంఘనలను నివారించే లక్ష్యంతో ఈ తీర్మానం రూపొందించారు. 47 మంది సభ్యులు కలిగిన మానవ హక్కుల మండలిలో తీర్మానానికి అనుకూలంగా 28 ఓట్లు రాగా, ఆరు ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. 13మంది గైర్హాజరయ్యారు.

పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ ఉపయోగిస్తున్న ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, అలాగే అటు పౌర ప్రయోజనాలకు ఇటు సైనిక ప్రయోజనాలకు ఉపయోగించగల పరికరాల దిగుమతులపై తక్షణమే స్వతంత్ర దర్యాప్తు చేపట్టాల్సిందిగా ఐక్యరాజ్య సమితి మద్దతు కలిగిన ఇన్వెస్టిగేటర్లను మండలి కోరింది. అయితే ఈ తీర్మానానికి కట్టుబడి వుండాల్సిన అవసరం లేదు. అమెరికా, జర్మనీ, ఇతర దేశాలు ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తుండగా, కొన్ని యురోపియన్ దేశాలు మాత్రం అనుకూలంగా ఓటు వేశాయి. చాలా దేశాలు గైర్హాజరయ్యాయి. అమెరికాతో కలిసి ఇజ్రాయిల్ ఈ తీర్మానాన్ని తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయిల్ పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ తరచుగా మండలిని విమర్శిస్తోంది. మరే ఇతర దేశంపైనా చేయనన్ని తీర్మానాలను మానవ హక్కుల మండలి, ఇజ్రాయిల్‌పై చేసింది.

దేశమంతా నీటి కష్టాలు

పదేళ్ల కనిష్టానికి పడిపోయిన నిల్వలు • ప్రధాన రిజర్వాయర్లలో 35 శాతమే

- దక్షిణ భారతంలో 20 శాతం
- కనీసం హెచ్చరించని కేంద్రం

శ్రీశైలం జలాశయం (ఫైల్)

ప్రజాశక్తి - న్యూఢిల్లీ

సాధారణ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ దేశమంతా నీటి కష్టాలు ముంచుకొచ్చాయి. దేశ వ్యాప్తంగా ప్రధాన జలాశయాలు, కీలక నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి నిల్వలు అనూహ్యంగా క్షీణిస్తున్నాయి. సెంట్రల్ వాటర్ కమిషన్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. వేసవికాలం ఇంకా ప్రారంభంలో ఉండగానే పలు ప్రాంతాల్లో నీటి నిల్వలు ప్రమాదకరమైన కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిజానికి ఈ పరిస్థితికి సంబంధించిన సంకేతాలు రెండు, మూడు నెలల క్రితమే అందినట్లు సమాచారం. వాతావరణశాఖ చేసిన ముందస్తు హెచ్చరికలు, అప్పట్లోనే రిజర్వాయర్లలోని నీటి నిల్వలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. అయినా, ఈ ముంచుకొస్తున్న ఈ అత్యవసర ముప్పు గురించి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు నామమాత్రపు హెచ్చరికలు అందలేదు. దీంతో అనేక రాష్ట్రాలు డిసెంబరు, జనవరి నెలల్లో కూడా జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే నేరుగా కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉన్న 150 ప్రధాన రిజర్వాయర్లలోనూ ఇదే స్థితి. ఈ నెల 4వ తేదీ (గురువారం) నాటికి ఈ ప్రాజెక్టుల్లో 61.801 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బిసిఎం) నీటి నిల్వ ఉంది. ఇది మొత్తం సామర్థ్యంలో 35 శాతం మాత్రమే! గతేడాది ఇదే సమయానికున్న నీటి నిల్వతో పోలిస్తే ఇది చాలా తక్కువ. పదేళ్ల సగటు నిల్వతో పోల్చినా కూడా ప్రస్తుత నిల్వలు తక్కువగా ఉన్నాయి. రెండు వారాల క్రితం ఈ ప్రాజెక్టుల్లో 67.591 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ ఉండగా, గతవారం 64.606కు, ఈ వారం 61.801 బిసిఎంలకు నీటి నిల్వలు పడిపోయాయి. జూన్ నెల వరకు వర్షాలు కురిసే అవకాశం లేకపోవడంతో ఈ నిల్వలు మరింత పడిపోతాయని, మహా నగరాలతో పాటు అనేక పట్టణాల్లో తాగునీటికి సైతం కొరత ఏర్పడే పరిస్థితి ఉందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే, ఎన్నికల వేళ అధికార పార్టీలు ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొనే అవకాశం ఉంది. పంజాబ్, రాజస్థాన్, ఒడిశా, పశ్చిమబెంగాల్, నాగాలాండ్, బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుల్లోని ప్రాజెక్టుల్లో పదేళ్ల సగటు నిల్వ (ఇదే సమయానికి) తక్కువకు చేరాయి.

దక్షిణ భారత దేశంలో..

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలోని 42 రిజర్వాయర్లలో కేవలం 20 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. గతేడాది ఇదే కాలంలో ఈ ప్రాజెక్టుల్లో 34 శాతం నీటి నిల్వ ఉంది. గడిచిన పదేళ్ల కాలంలో ఈ ప్రాజెక్టుల్లో కనిష్ట నీటి నిల్వ 28 శాతం. ఈ ఏడాది అంతకన్నా తక్కువ స్థాయికి నీటి నిల్వలు చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు అత్యంత కీలకమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఈ నెల 4వ తేదీ నాటికి డెడ్‌స్టోరేజీకి పైన 0.111 బిసిఎం మేర మాత్రమే నీటి నిల్వ (లైవ్ స్టోరేజి) ఉంది.

మహానది.. పెన్నార్ బేసిన్‌ల మధ్య..

మహానది, పెన్నార్ బేసిన్‌ల మధ్య ఉన్న 13 నదుల్లో నీటి నిల్వలు దాదాపు శూన్యంగా మారాయి. పెన్నార్ బేసిన్‌లో గత వారం 3.71 శాతంగా నీటిమట్టం ఉంటే ప్రస్తుత వారానికి 2.56 శాతానికి పడిపోయాయి. కావేరి బేసిన్‌లో ఇదే కాలానికి 23 నుండి 21 శాతానికి నీటి మట్టం పడిపోయింది. వీటితోపాటు రుషికల్య, బహుదా, వంశధార, నాగావళి, శారద, వరాహ, తాండవ, ఏలూరు, గుండ్లకమ్మ, తమ్మిలేరు, మూసి, పాలేరు, మున్నేరులలో మార్చి 21 నుంచి నీటి ప్రవాహ లేని పరిస్థితి నెలకొంది. దీంతో వీటి పరివాహక ప్రాంతంలో నీటి నిల్వలు కనిష్టానికి పడిపోయాయి. ఇవి దాదాపు 86,643 చదరపు కిలోమీటర్ల మేర ప్రవహిస్తుండటం గమనార్హం. సిడబ్ల్యుసి నివేదిక ప్రకారం ఒక్క సింధు మినహా మిగిలిన అన్ని ప్రధాన నదుల్లోనూ (గంగా, గోదావరి, మహానది, తాపీ, నర్మద, మహి, కృష్ణా, బ్రహ్మపుత్ర) నీటి ప్రవాహాలు గణనీయంగా తగ్గాయి. దీంతో పరివాహక ప్రాంతాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. బెంగళూరులో ఇప్పటికే తాగునీటికి సమస్య ఏర్పడింది. ఏప్రిల్ జూన్ మధ్య తీవ్ర ఎండలు, వడగాడ్పులు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వాలు ఇప్పటికైనా ముంచుకొస్తున్న ఈ సమస్యపై దృష్టి పెడతాయో లేదో చూడాలి.

శాంతిస్వరూప్ కన్నుమూత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శాంతి స్వరూప్ (ఫైల్)

తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలకు సుపరిచితమైన శాంతి స్వరూప్ (74) శుక్రవారం కన్నుమూశారు. రెండు రోజుల క్రితం గుండె సంబంధ సమస్యతో సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 1983 నవంబర్ 14న తొలిసారిగా దూరదర్శన్‌లో తెలుగులో వార్తలు చదివారు. పదేళ్ల వరకు టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి చెప్పేవారు. 2011లో పదవీ విరమణ చేసేవరకూ ఆయన దూరదర్శన్‌లో పలు విభాగాల్లో సేవలందించారు. విలక్షణమైన శైలి, స్పష్టమైన ఉచ్చారణతో అత్యుత్తమ న్యూస్ రీడర్‌గా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. శాంతిస్వరూప్ మరణం పట్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సిఎంలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం ప్రకటించారు.

కొత్త జిల్లాల ఏర్పాటు చట్టబద్ధమే

జిల్లా కేంద్రాల విషయంలో జోక్యం చేసుకోలేం • హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

జిల్లాల ఏర్పాటు ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన మూడు వేర్వేరు ప్రజాహిత వ్యాజ్యాలను హైకోర్టు డిస్మిస్ చేసింది. అన్నమయ్య జిల్లా ప్రధాన కేంద్రాన్ని రాజంపేట కాకుండా రాయచోటిగా చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఆమోదించింది. రామచంద్రాపురాన్ని కోనసీమ జిల్లాలో విలీనం చేస్తూ జారీ చేయడాన్నీ సమర్ధించింది. హిందూపూర్ జిల్లాగా ఏర్పాటు చేయకుండా పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లాగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. హిందూపూర్ పార్లమెంటరీ నియోజకవర్గాన్ని పుట్టపర్తి జిల్లా కేంద్రంగా ప్రభుత్వం చేయడాన్ని హైకోర్టు సమర్ధించింది. కొత్త జిల్లాల ఏర్పాటు, వాటి కేంద్రాల ఏర్పాటు విషయంలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. అవన్నీ చట్ట ప్రకారం జరిగాయని చెప్పింది. అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిశీలన, పరిష్కారం తర్వాతే కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిందని స్పష్టం చేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. పుట్టపర్తిని జిల్లా ప్రధాన కేంద్రంగా చేయడాన్ని హిందూపూర్ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ బాలాజీ మనోహర్, అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటిగా నిర్ణయించడాన్ని జిల్లా కేంద్ర సాధన సమితి అన్నమయ్య జిల్లా కన్వీనర్ టి లక్ష్మీనారాయణ, అడ్వకేట్స్ జెఎసి రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు న్యాయవాదుల సంఘంతోపాటు చార్టెర్డ్ అకౌంటెంటు సాధు సుబ్రమణ్యం పంత్, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విలీనం చేయడాన్ని సవాలు చేస్తూ వై వీర వెంకట సత్యనారాయణ రామరాజు వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. వీటిని కొట్టేసిన హైకోర్టు, జిల్లాల ఏర్పాటు, వాటి కేంద్రాల ఎంపిక అంతా చట్టబద్ధంగా జరిగిందని స్పష్టం చేసింది.

రైతులకు కనీస మద్దతు ధర

ఎపికి ప్రత్యేక హోదా

- 30 లక్షల ఉద్యోగాల కల్పన
- పేదలకు ఏడాదికి రూ. లక్ష
- రూ.450కే గ్యాస్ సిలిండర్
- ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ హామీ
- సిఎఎ, యుసిసిపై మౌనం

మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న చిదంబరం, సోనియాగాంధీ, ఖర్గే, రాహుల్‌గాంధీ తదితరులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల విశ్వాసం చూరగొనడం కోసం కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపించింది. దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని, ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని, అగ్నిపథ్ ప్రాజెక్టు రద్దు చేస్తామని, రైతులకు కనీస మద్దతు దర కల్పిస్తామని, యువతకు అప్రెంటిస్‌షిప్ కల్పిస్తామని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, 450 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఎస్సీ ఎస్టీ, ఒబిసిల రిజర్వేషన్లపై ఉన్న 50శాతం పరిమితిని ఎత్తివేస్తామని, మిడ్డే మీల్, అంగన్‌వాడీల వేతనాలను పెంచుతామని మిగతా 5లో

చేయగలిగిందే చెబుతున్నాం : ఖర్గే

చేయగల్గినవే చెబుతున్నామని మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న వాటిలో కొన్ని హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాల్లో అమలు చేసి చూపించామన్నారు. ఈ మ్యానిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నామని చెప్పారు.

ఎల్గార్ పరిషత్ కేసులో షోమా సేన్‌కు సుప్రీం బెయిల్

న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషత్ కేసులో సామాజిక కార్యకర్త షోమా కాంతి సేన్‌కు సుప్రీం శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌పై వున్న కాలంలో ప్రత్యేక కోర్టుకు తెలియచేయకుండా ఆమె మహారాష్ట్రను వీడి బయటకు వెళ్ళరాదని ఆదేశించింది. నాగపూర్‌కు చెందిన కార్యకర్త సేన్‌ను అర్బన్ నక్సల్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018 జూన్ 6న ఆమెను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసి జైలులో పెట్టింది. సేన్‌తో పాటు మరో 8మందిని అరెస్టు చేశారు. నాగ్‌పూర్ యూనివర్శిటీలో సేన్ ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా పనిచేసేవారు. 2017 ఆగస్టులో ఆమె భర్త తుషారకాంతి భట్టాచార్యను ఇదే విధంగా అరెస్టు చేశారు. తర్వాత బెయిల్‌పై ఆయన విడుదలయ్యారు. ఎల్గార్ పరిషత్ కేసులో ఏడుగురు ఇప్పటికీ కటకటాల వెనుక మగ్గుతున్నారు. ఫాదర్ స్టాన్ స్వామి జ్యుడీషియల్ కస్టడీలో వుండగానే 2021 జులైలో కన్నుమూసిన సంగతి తెలిసిందే.

రోజంతా విశ్రాంతి

- వైఎస్ భారతి రాకతో ఎవ్వరినీ కలవని సిఎం
- జగన్ పిలుపు కోసం నేతల ఎదురుచూపులు

లోపలి పేజీలో..

వైసిపి ఎమ్మెల్సీ ఇక్బాల్ రాజీనామా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజుకు విజ్ఞప్తి చేశారు. తన పదవీకాలం 2027 మార్చి వరకు ఉందని, వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని శుక్రవారం లేఖలో పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని ఇ-మెయిల్ ద్వారా పంపినట్లు పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. ఇక్బాల్ 2019 ఎన్నికల్లో హిందూపురం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి నందమూరి బాలకృష్ణ చేతిలో ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం అదే స్థానం నుంచి దీపికను వైసిపి అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఆయన టిడిపిలో చేరవచ్చునే ప్రచారం జరుగుతోంది.

బస్సుయాత్రలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

వైఎస్ఆర్ బిడ్డగా పోటీ

- కడపలో వివేకా హంతకులను ఓడించండి
- బస్సు యాత్రలో వైఎస్.షర్మిల

ప్రజాశక్తి- కాశినాయన (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్.వివేకానందరెడ్డి హంతకులను ఓడించాల్సిన అవసరం ఉందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలం అమగంపల్లెలో శుక్రవారం ఆమె బస్సు యాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి కలసపాడుకు చేరుకుని సెయింట్ పాల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పోరుమామిళ్ల, బి.కోడూరు, బద్వేలు, అట్లూరు మండలాల్లో బస్సు యాత్ర తొలిరోజు సాగింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వివేకానందరెడ్డి హంతకులను కాపాడేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పదవిని వాడుకుంటున్నారని విమర్శించారు. హంతకులను చట్ట సభలకు వెళ్లనీయకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మిగతా 2లో

ఏడోసారి వడ్డీ రేట్లు యథాతథం

ముంబయి : హెచ్చు వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం లభిస్తుందని ఆశించిన రుణ గ్రహీతలకు ఆర్‌బిఐ నిరాశనే కల్పించింది. వరుసగా ఏడోసారి కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆ వివరాలను శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. రెపో రేటును యథాతథంగా కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్థిక వృద్ధి గాడిలో పడిందన్నారు. 2023 డిసెంబర్‌లో 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం.. గడిచిన జనవరి, ఫిబ్రవరి నెలల్లో 5.1 శాతానికి తగ్గిందన్నారు. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగిందని, ఆర్‌బిఐ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని తెలిపారు. 2024-25లో వృద్ధి రేటు 7 శాతంగా ఉండొచ్చన్నారు. ప్రస్తుత జూన్ త్రైమాసికంలో 7 శాతం, సెప్టెంబరులో 6.9 శాతం, మూడు, నాలుగు త్రైమాసికాల్లో 7 శాతం చొప్పున వృద్ధి రేటు ఉండొచ్చన్నారు.

మండుటెండలో 'ఉపాధి'

- వేతనాల పెంపు సరే.. వసతులేవీ?
- ఉపాధి కార్మికుల అవస్థలు పట్టించుకోని సర్కారు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కొలతలు, నిబంధనల ప్రకారం పని చేస్తే ఇప్పటి వరకు రోజుకు రూ.272 వేతనం ఇచ్చేవారు. ఈ నెల 1 నుంచి రూ.28 పెంచుతూ ప్రభుత్వం జిఒ జారీ చేసింది. దీంతో రోజూ వారీ వేతనం రూ.300కి పెరిగింది. అయితే, పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.రాయవరంలో పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ఈ గ్రామంలో సుమారు 400 మంది కార్మికులు ఉండగా ప్రస్తుతం వంద మంది పనిచేస్తున్నారు. మూడేళ్ల క్రితం టెంట్లు ఇచ్చారని, ఇప్పుడు అవి చిరిగిపోవడంతో చెట్ల నీడన సేదతీరుతున్నామని కార్మికులు శీలం సత్యనారాయణ, పోలినాటి ప్రకాష్‌బాబు, కాటూరి విజయ ప్రసాదరావు తెలిపారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో లేవని చెప్పారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు.

పిఠాపురం మండలం పి. రాయవరంలో ఎండలోనే పని చేస్తున్న కూలీలు

కాకినాడ జిల్లాలో 2.74 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 4.48 లక్షల మంది కార్మికులు ఉన్నారు. వీరిలో 3.15 లక్షల మందికి మాత్రమే రెగ్యులర్‌గా పని కల్పిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో రెండు రోజులుగా 29 వేల మందికి మాత్రమే పనులు కల్పించారు. ఉదయం 6:30 నుంచి 10 గంటల వరకు పనులు కల్పిస్తున్నారు. వరి కోతలు ప్రారంభం కావడంతో సంఖ్య తక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ నెలలో సుమారు 80 వేల మందికి పని కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ఉక్కిరిబిక్కిరవుతున్న కార్మికులు

ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ఫిబ్రవరి నెల నుంచి జూన్ వరకు ప్రతి ఏటా ప్రత్యేక అలవెన్సులు ఇచ్చేవారు. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి నుంచి మే వరకు 30 శాతం, జూన్‌లో 20 శాతం వేసవి భత్యం అందించే వారు. ఎన్ఐసి సర్వర్ ద్వారా పనులు కేటాయించడంతో వేసవి భత్యాన్ని తొలగించారు. గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు.

ఇబ్బందులు పడుతున్నాం

రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి మాది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నాం. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు.

– ఎన్.ప్రకాశరావు, ఉపాధి కార్మికుడు, తాళ్లరేవు

ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాం

రెండు రోజులుగా పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ద్వారా 20 వేల ఒఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాం. ప్రతి మండలానికి వెయ్యి ప్యాకెట్లను పంపిణీ చేశాం. ఎండ వేడిమి తట్టుకోలేక ఇబ్బంది పడే పరిస్థితి వచ్చినప్పుడే ఒఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించాలని ఆదేశాలిచ్చాం. అన్ని ప్రాంతాల్లోనూ మంచినీటి టిన్నులను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలిచ్చాం. ప్రథమ చికిత్స కిట్లలో మందులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

– అడపా వెంకటలక్ష్మి, డ్వామా పిడి, కాకినాడ జిల్లా

కేంద్రం దిగొచ్చే వరకూ ఉక్కు పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగొచ్చి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించ డంలేదని ప్రకటించేంత వరకూ పోరాటం కొనసాగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1149వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సిఎంఎం, సిఆర్ఎంపి, లూబ్రికెంట్, హైడ్రాలిక్స్ విభాగాలఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దే శించి ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్లాంట్‌ను రక్షించుకునేందుకు పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు విశాఖ ఉక్కును పరిరక్షిస్తామని మేనిఫెస్టోల్లో పెట్టాలని కోరారు. కర్మాగారాన్ని రక్షించే వారికే రానున్న ఎన్నికల్లో కార్మికులు మద్దతుగా నిలుస్తారని తెలిపారు.

బార్ కౌన్సిల్ నూతన కార్యవర్గం

ఏకగ్రీవంగా బార్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్‌గా సీనియర్ న్యాయవాది ఎన్ ద్వారకానాథ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా ఎస్ కృష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ మెంబర్స్ అంతా వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బార్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉన్న గంటా రామారావు, వైస్ ఛైర్మన్ కె రామజోగేశ్వరరావు ఇటీవల తమ పదవులకు రాజీనామా చేయడంతో వీరి ఎన్నిక జరిగింది. శుక్రవారం చివరి రోజునాటికి ద్వారకానాథ్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆయన ఎన్నికను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఆలూరు రామిరెడ్డి ప్రకటించారు. జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసే వ్యక్తి బార్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం ఇదే తొలిసారి. వైస్ ఛైర్మన్‌గా విశాఖపట్నంకు చెందిన ఎస్ కృష్ణమోహన్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైద్యవిద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

వైద్య విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన తిరుపతిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ... పద్మావతి మహిళ వైద్య కళాశాలలో మూడవ సంవత్సరం అభ్యసిస్తున్న కె.మోక్ష (22) ఎస్‌వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతాప్ అపార్ట్‌మెంట్‌లో తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నారు. శుక్రవారం ఇంట్లో ఉలుకు పలుకు లేకుండా పడి ఉండడంతో గమనించిన తల్లి వెంటనే కుమార్తెను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. అధిక మోతాదులో మందు బిల్లలు వేసుకోవడం వల్ల మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. విద్యార్థి తండ్రి బాబ్జి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్ఆర్ బిడ్డగా పోటీ

(మొదటిపేజీ తరువాయి)

హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగన్‌ను ఓడించాలని కోరారు. వైఎస్ఆర్ బిడ్డగా కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని, దీనికి కారణం జగనేనని అన్నారు. బాబాయిని చంపిన హంతకుడుకి మళ్లీ సీటు ఇచ్చారని, హంతకులను కాపాడుతున్నారని విమర్శించారు. న్యాయం ఒకవైపు, అధికారం మరోవైపు ఉందన్నారు. అధర్మం వైపు నిలబడ్డ అవినాష్‌రెడ్డి కావాలో? న్యాయం వైపు నిలబడ్డ వైఎస్ షర్మిల కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు.

బిజెపికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన జగన్

ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టుపెట్టారని, విభజన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని షర్మిల అన్నారు. ప్రత్యేక హోదా లేదు, కడప ఉక్కు పరిశ్రమ కూడా లేదని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమను శంకుస్థాపనల ప్రాజెక్టుగా మార్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్ రెండుసార్లు శంకుస్థాపన చేశారే తప్ప, కార్యరూపం దాల్చలేదని తెలిపారు.

వివేకాను చంపిన వారికి, షర్మిలకు మధ్య పోటీ : సునీత

తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డిని చంపిన వారికి, షర్మిలకు మధ్య కడప పార్లమెంట్ స్థానంలో పోటీ జరుగుతోందని వివేకా కుమార్తె వైఎస్.సునీత అన్నారు. షర్మిలను ఎంపీ చేయాలని తన తండ్రి ఎంతగానో తాపత్రయపడ్డారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే తన తండ్రిని క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పెదనాన్న వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉంటే దీన్ని సహించేవారా? పదవుల కోసం తమ్ముడిని చంపితే చూసి తట్టుకొనేవారా? అని అన్నారు. కడప ఎంపీగా షర్మిలను దీవించి అవినాశ్‌రెడ్డిని ఓడించాలని కోరారు. బస్సు యాత్రలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, బద్వేలు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్‌డి.విజయజ్యోతి, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కేంద్ర మాజీ మంత్రి కృపారాణి

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహనరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమగంపల్లె వద్ద బస్సు యాత్ర సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. కిల్లి కృపారాణి ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన విషయం విదితమే.

అచ్చెన్న, అయ్యన్నకు ఇసి నోటీసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పార్టీ నేత అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలు చేయడంపై ఎన్నికల కమిషన్‌కు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల కమిషన్ 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది.

అభ్యర్థుల కేసుల వివరాలివ్వండి – డిజిపికి టిడిపి నాయకుల వినతి

రానున్న ఎన్నికల్లో తమ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులపై ఏ స్టేషన్‌లో ఏమేమి కేసులు ఉన్నాయో వాటి వివరాలు చెప్పాలని టిడిపి నేతలు కోరారు. ఈ మేరకు డిజిపి కె రాజేంద్రనాథ్‌రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కలిసి కోరారు. అనంతరం ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. నామినేషన్ల సందర్భంగా తమ పార్టీ అభ్యర్థులు కేసుల వివరాలు ఇసికి సమర్పించాల్సి ఉన్నందున వాటి వివరాలు ఇవ్వాలని కోరారు. 2021లో తమ పార్టీ కార్యాలయంపై దాడి జరిగితే ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించామని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఎన్నికల కమిషన్‌కు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. చంద్రబాబుపై అమర్యాద, అసభ్య పదజాలాల తో దుష్ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి పలువురు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పలు జిల్లాలకు చెందిన నేతలు టిడిపిలో చేరారు. గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్ తన అనుచరులతో టిడిపి కండువా కప్పుకున్నారు. అనంతపురం నగర వైసిపి మాజీ అధ్యక్షులు జయరామ్ నాయుడు, అనంతపురం రూరల్ మాజీ ఎంపిపి హేమలత తదితరులు టిడిపి గూటికి చేరారు. పెన్షనర్లను వాడుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారని లోకేష్ ఈ సందర్భంగా అన్నారు.

తిరుపతి, ఎర్రగుట్టలో గుడిసెలు వేసుకున్నవారిపై

బైండోవర్ కేసులు ఉపసంహరించాలి

- దోశపాడు నిర్బంధం, బద్వేలులో గుడిసెల కూల్చివేతకు ఖండన
- సిపిఎం రాష్ట్ర కమిటీ తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుపతి, ఎర్రగుట్టలో గుడిసెలు వేసిన 17 మంది పేదలపై అక్రమంగా పెట్టిన బైండోవర్ కేసులను ఉపసంహరించాలని, ఏలూరు జిల్లా దోశపాడులో పోలీసుల నిర్బంధం, కడప జిల్లా బద్వేలులో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చివేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశం రెండోరోజు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరైన ఈ సమావేశం నిర్బంధాలు, పేదల గుడిసెల కూల్చివేతపై తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎర్రగుట్టలో గుడిసెలు వేసిన 17 మందిపై బైండోవర్ కేసులు పెట్టడం దుర్మార్గమని, వాటిని ఉపసంహరించాలని కోరారు. జగనన్న పట్టాలు పొందిన అర్హులైన పేదలకు స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. కరకంబాడీ పంచాయతీ సర్వే నెంబరు 153/1లో ఉన్న 125 ఎకరాల గుట్టను వైసిపి నాయకులు ఆక్రమించి గ్రావెల్ తవ్వకాలు చేపట్టారని, మరోవైపు జగనన్న ఇళ్లపట్టాలు పొందిన పేదలకు స్థలాలు చూపలేదని తెలిపారు. నాలుగేళ్లుగా స్థలాలు చూపని నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఎర్రగుట్ట మీద గుడిసెలు వేసుకున్నారని, ప్రత్యామ్నాయం చూపకుండా అధికారులు దుర్మార్గంగా పేదల గుడిసెలను తొలగించారని తీర్మానంలో పేర్కొన్నారు. స్థలాలు చూపాలని కూల్చివేసిన తర్వాత నెలరోజులుగా పేదలు అధికారుల చుట్టూ తిరిగారని, 2018లో జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మీద కూడా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అన్నారు. పేదలు మళ్లీ ఎక్కడ ఎర్రగుట్టలో గుడిసెలు వేస్తారో అనే అనుమానంతో 17 మంది సిపిఎం నాయకులు, పేదలను ఇళ్ల వద్ద తెల్లవారుజామున అరెస్టు చేసి రేణిగుంట, ఎయిర్‌పోర్టు స్టేషన్లకు తరలించారని తెలిపారు. అక్రమంగా పెట్టిన కేసులు ఉపసంహరించాలని, పేదలకు ఇంటిస్థలాలు చూపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఏలూరు జిల్లా దోశపాడులో 120 ఎకరాలు దళితుల భూములను పెత్తందారులు ఆక్రమించుకున్నారని, రెవెన్యూ కోర్టులు పేదల భూములకు రక్షణ కల్పించాలని చెప్పినా అధికార పార్టీ నాయకులు వందలాదిమంది పోలీసులను తెచ్చి పేదలను తమ భూముల్లోకి రాకుండా అడ్డుకున్నారని తీర్మానంలో పేర్కొన్నారు. కడప జిల్లా బద్వేలు మూడు ప్రాంతాల్లో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తుంటే రాత్రికి రాత్రి వాటిని కూల్చేశారని, పేదలకు సంబంధించి వంట సామానులు, దుస్తులు, సామగ్రి కాలిపోయాయని పేర్కొన్నారు. ఇంత దారుణానికి పాల్పడిన అధికారులు, పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటమే జగ్జీవన్‌రామ్‌కు నివాళి

- వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వి శ్రీనివాసరావు తదితరులు

కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే జగ్జీవన్‌రామ్‌కు ఘనమైన నివాళి అని దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడ శిఖామణి సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబూరావు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శి జి నటరాజ్‌తో కలిసి శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు అంద్ర మాల్యాద్రి అధ్యక్షత వహించారు. సభలో విఎస్ఆర్ మాట్లాడుతూ.. దేశంలో మనువాద, మతోన్మాద పాలనలో కుల వ్యవస్థ పెరిగిపోతోందన్నారు. రాజ్యాంగ హక్కులు కాలరాయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తూ రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారన్నారు. జగ్జీవన్‌రామ్ కార్మికశాఖ మంత్రిగా కార్మిక చట్టాలను తీసుకొస్తే, మనువాద మతోన్మాద పాలకులు నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చి కార్మిక చట్టాలను, యాజమాన్యాలకు తాకట్టు పెడుతున్నారన్నారు. నాడు ఉద్యోగుల బీమా చట్టం ద్వారా ప్రావిడెంట్ ఫండ్‌ను ఏర్పాటుచేసి కార్మికుల జీవితాలకు భరోసా కల్పిస్తే నేటి మనువాద మతోన్మాద పాలకులు ఆ నిధులను కాజేస్తున్నారని శ్రీనివాసరావు విమర్శించారు. దేశంలో కుల వ్యవస్థ పెరిగిపోతోందనడానికి మన రాష్ట్రంలో నేటికీ జరుగుతున్న కుల దురహంకార హత్యలు, దారుణమైన కుల దురహంకార దాడులే ఉదాహరణ అని అన్నారు. విజయవాడలో సైతం దళిత ఉద్యోగులకు ఇళ్లు అద్దెకు ఇవ్వకపోవడం నిదర్శన మన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన వారిలో డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి క్రాంతికుమార్, నాయకులు శ్యామ్‌బాబు, రారాజు, నరసింహారావు, గురుమూర్తి, కిరణ్, వరప్రసాద్, గంగాధర్, శ్రీనివాస్ ఉన్నారు.

22 మంది వలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి -కోట (తిరుపతి జిల్లా)

రాష్ట్రంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగు తూనే ఉన్నాయి. శుక్రవారం తిరుపతి జిల్లాలో 22 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. కోట మండలంలో ఎనిమిది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను కోట ఎంపిడిఒ శంకరయ్యకు అందజేశారు. కోట మండలంలో 48 మంది వలంటీర్లు ఉండగా ఇప్పటి వరకు 33 మంది రాజీనామా చేశారని ఎంపిడిఒ తెలిపారు. అదేవిధంగా కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని సచివాలయంలో 14 మంది వలంటీర్లు రాజీనామా లు చేశారని ఎంపిడిఒ చెప్పారు.

రూ.27 లక్షల బంగారు ఆభరణాలు సీజ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (వైఎస్ఆర్ జిల్లా)

వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులో వాహనాల తనిఖీలో రూ.27 లక్షలు విలువైన బంగారు ఆభరణా లను సీజ్ చేసినట్లు డిఎస్‌పి మురళీధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం, ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి ఆర్‌టిసి బస్టాం డ్ వద్ద శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌కు చెంది న రాజారామ్ కరుప్పుస్వామి కారును పరిశీలిం చగా రూ.27 లక్షల విలువైన 400 గ్రాములు బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.

సిపిఐ అభ్యర్థులు వీరే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ నుంచి పోటీ చేసే పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం వెల్లడించారు. సిపిఐ ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. సిపిఎం పోటీ చేసే స్థానాల్లో సిపిఐ మద్దతునిస్తుందని చెప్పారు. మిగిలిన చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతునివ్వాలని సిపిఐ నిర్ణయించిందన్నారు.

గుంటూరు ఎంపి అభ్యర్థి : జంగాల అజయ్‌కుమార్

ఎమ్మెల్యే అభ్యర్థులు...

విశాఖ పశ్చిమ	: అత్తిలి విమల
ఏలూరు	: బండి వెంకటేశ్వరరావు
విజయవాడ పశ్చిమ	: జి.కోటేశ్వరరావు
అనంతపురం అర్బన్	: సి.జాఫర్
పత్తికొండ	: పి.రామచంద్రయ్య
తిరుపతి	: పి.మురళి
రాజంపేట	: భూక్య విశ్వనాథనాయక్
కమలాపురం	: గాలి చంద్ర

94 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

- శశి భూషణ్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాటికి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ 94 శాతం లబ్ధిదారులకు అందజేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రూ.1,847.52 కోట్లు నగదును పింఛనుదారులకు అందజేశామన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛనుదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు పింఛన్ల పంపిణీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలన్నారు.

రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం

- ఆక్వా రైతులను అన్నివిధాలా ఆదుకుంటాం
- నరసాపురం, పాలకొల్లు పర్యటనల్లో టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాన్వాయ్‌కు అడ్డుతగిలిన కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న చంద్రబాబు

రాష్ట్రంలో 2019 నుంచి ఉద్యోగావకాశాలు లేకుండా యువతను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వీర్యం చేశారని, రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగత ఉందని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని, సర్వీసు కమిషన్ ఉద్యోగాలన్నీ భర్తీ చేయడంతో పాటు ఏడాదికి నాలుగు లక్షలు చొప్పున 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజాగళం యాత్రలో భాగంగా శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, పాలకొల్లులో ఆయన పర్యటించారు. ఆయా చోట్ల నిర్వహించిన సభల్లో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల ఆదాయాలు తగ్గి ఖర్చులు పెరిగిపోయాయన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం వెనక్కుపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ రైతూ బాగోలేరని, అన్నదాత సంక్షోభంలో కూరుకుపోయారని, గోనె సంచులు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రం ఉందని విమర్శించారు. లంచాలు ఇచ్చి రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితికి సిఎం తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో 93 శాతం మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారని తెలిపారు. 2014లో రుణమాఫీతోపాటు రైతురథం కింద ట్రాక్టర్లు, భూసార పరీక్షలు నిర్వహించామని, ఆక్వా, ఉద్యాన పంటలను అభివృద్ధి చేశామని అన్నారు. 2014–18లో ఆక్వారంగం దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఆక్వాసీడ్, ఫీడ్, సెస్, ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు, విద్యుత్ ఛార్జీలు పెరిగిపోయాయని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే ఆక్వాకు పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పారు. భూ హక్కు చట్టం అమల్లోకి వస్తే ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టేస్తారని, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. ప్రతిఒక్కరికీ రెండు సెంట్ల ఇంటి పట్టా ఇస్తామని హామీ ఇచ్చారు. నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తీవ్ర అవినీతికి పాల్పడ్డారని, ఇసుక, ఇంటి స్థలాల్లో దోపిడీ చేశారని ఆరోపించారు.

చంద్రబాబుకు అసమ్మతి సెగ

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో టిడిపి అధినేత నారా చంద్రబాబుకు అసమ్మతి సెగ తగిలింది. పాలకొల్లు, నరసాపురం పర్యటనకు వెళ్లేందుకు నల్లజర్లలోని స్థానిక ఎకెఆర్‌జి కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు కాన్వాయ్‌లో బయలుదేరారు. ఈ సమయంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్‌పి మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అనుచరులు చంద్రబాబు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. మద్దిపాటి వెంకటరాజు అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ నినదించారు.

దీంతో చంద్రబాబు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. 'అభ్యర్థిని మార్చే ప్రసక్తి లేదు. ఇష్టమైన వారు సహకరించండి కష్టమైతే తప్పుకోండి' అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఒకానొక దశలో ఓ కార్యకర్తపై 'గెట్ అవుట్' అంటూ సీరియస్ అయ్యారు.

పింఛను జాప్యంపై సిఇఒ విచారణ చేపట్టాలి : చంద్రబాబు

పింఛను జాప్యం, పింఛనుదారుల మరణాలపై సిఇఒ విచారణ చేపట్టాలని చంద్రబాబు కోరారు. తాము అధికారంలోకి వస్తే పింఛనును నాలువేలకు పెంచుతామని, ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ మాసాలకు కూడా ఈ పింఛనును వర్తింపజేస్తామని తెలిపారు. రాజకీయ కుట్రతో పింఛనుదారుల మరణాలకు జగన్‌మోహన్‌రెడ్డి కారకుడయ్యారని ఆరోపించారు. సిఎం పదవికి రాజీనామా చేసి తక్షణమే వైదొలగాలని డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మార్చితో బడ్జెట్ ముగుస్తుందని తెలిసినా ముందుగానే ఎందుకు నిధులు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛను ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు.

టిడిపిలోకి రఘురామకృష్ణంరాజు

నరసాపురం ఎంపి కనుమూరి రఘురామకృష్ణంరాజు టిడిపిలో చేరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజును ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నుంచి తప్పించి రఘురామకృష్ణంరాజుకు టిక్కెట్ ఇస్తారనే ప్రచారమూ జోరుగా సాగుతోంది. రఘురామ చేరికతో ఇటు మంతెన రామరాజుకు లేదా భూపతిరాజు శ్రీనివాసవర్మకు టికెట్ గల్లంతు కావడం ఖాయమనే ప్రచారం ఊపందుకుంది.

బోటులో పేలిన సిలిండర్

- తొమ్మిదిమంది మత్స్యకారులకు గాయాలు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

సముద్రంలో చేపల వేట సాగిస్తుండగా బోటులో ఉన్న సిలిండర్ పేలడంతో తొమ్మిది మంది మత్స్యకారులు గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన విశాఖ తీరానికి 65 నాటికల్ మైళ్ల దూరంలోగల కాకినాడ తీరానికి సమీపంలోని వాకలపూడి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. బోటులోని సిబ్బంది ఇచ్చిన సమాచారంతో విశాఖపట్నం నుంచి ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్‌లో సంఘటనా ప్రాంతానికి కోస్ట్‌గార్డు రక్షక దళం చేరుకుంది. గాయపడిన మత్స్యకారులను కోస్ట్ గార్డు నౌక సిజిఎస్ వీరలో విశాఖ తీరానికి తీసుకొచ్చింది. అనంతరం చికిత్స నిమిత్తం కెజిహెచ్‌కు తరలించింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఆర్.సత్తిబాబు, నాయేటి వజ్రం, ఎస్.సత్తిబాబు, కె.ధర్మారావు, స్వల్పంగా గాయపడిన వారిలో వై.సత్తిబాబు, ఎం.భైరవ, ఆర్.గంగాద్రి, డి.వీరబాబు, డి.శ్రీను ఉన్నారు. ప్రమాదానికి గురైన వారంతా కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వారిని కోస్ట్ గార్డ్ అధికారి ప్రకాష్ తెలిపారు. క్షతగాత్రులను మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కర్రి చంద్రశేఖర్ పరామర్శించారు.

ఫిర్యాదులు నేరుగా అందజేయొచ్చు

- సిఇఒ ఎంకె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రతిరోజూ సాయంత్రం 4, 5 గంటల మధ్య ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను, విజ్ఞాపనలను తమకు నేరుగా రాష్ట్ర సచివాలయంలో అందజేయొచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యాలయ పనిదినాలతోపాటు ప్రభుత్వ సెలవు దినాల్లోనూ తమ కార్యాలయంలో ఫిర్యాదులు, విజ్ఞాపనలను అందజేయవచ్చన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో ఫిర్యాదులను స్వీకరించే సదుపాయం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెంబరు 129లో ఫిర్యాదు సెల్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

రూ.47.49 కోట్ల సొత్తు స్వాధీనం

ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.47.49 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సిఇఒ ఎంకె మీనా తెలిపారు. ఇందులో రూ.17.85 కోట్లు నగదు, రూ.8.82 కోట్లు విలువ చేసే మద్యం, రూ.1.63 కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎన్నికల్లో ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఉచితాలు రూ.1.56 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు రూ.12.36 కోట్లు విలువైన వస్తువులతోపాటు రూ.5.24 లక్షలు విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-గార్లదిన్నె (అనంతపురం జిల్లా)

గోసుల మల్లికార్జున (ఫైల్)

అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మర్తాడు గ్రామానికి చెందిన గోసుల మల్లికార్జున (38) తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో గత నాలుగేళ్లుగా వర్షాధారం, బోరుబావుల ద్వారా వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేస్తున్నారు. పంటల సాగు, బోర్లు వేయించేందుకు దాదాపు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. వరుసగా పంటల్లో నష్టం రావడంతో చేసిన అప్పులు తీర్చే మార్గంలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మల్లికార్జునకు భార్య మల్లీశ్వరి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబుతో కలిసి షర్మిల కుట్రలు

- మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై వైఎస్ షర్మిల కుట్రలు చేస్తున్నారని, ఆమె పూర్తిగా చంద్రబాబు ఉచ్చులో చిక్కుకుపోయారని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. షర్మిల ఏం రాజకీయం చేయాలనుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ పేరును ఛార్జిషీట్‌లో చేర్చిన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారని ప్రశ్నించారు. కోర్టు పరిధిలో ఉన్న వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై ఎలా మాట్లాడుతారన్నారు. 'షర్మిల చాలా విషయాల్లో యూటర్న్ తీసుకున్నారు. ఆమె చేస్తున్న రాజకీయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తలవంపులు తెచ్చేలా ఉంది' అని అన్నారు.

తెలుగు కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుమల

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి పరిపాలనా భవనంలో డయల్ యువర్ ఇఒ కార్యక్రమం శుక్రవారం జరిగింది. 29 మంది భక్తులు 38 సమస్యలను ఫోన్ ద్వారా ఇఒకు తెలియజేశారు. తొలుత టిటిడి ఆధ్వర్యంలో తొలిసారిగా ముద్రించిన తెలుగు కేలండర్‌ను ఆవిష్కరించారు. వచ్చే వారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇఒ ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 9న ఉగాదిని పురస్కరించుకుని టిటిడి ఆస్థాన పండితులు ఆస్థానం, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారని తెలిపారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై, బెంగళూరులోని టిటిడి సమాచార కేంద్రాల్లోనూ పంచాంగం అందుబాటులో ఉంటుందన్నారు.

గూడ్స్ రైలులో మంటలు

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలోని కృష్ణా కెనాల్ జంక్షన్ వద్ద బొగ్గుతో వెళ్తున్న గూడ్స్ రైలులో శుక్రవారం ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తమై మంటలు ఆర్పడంతో ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పుల్‌బూషియా నుంచి తమిళనాడులోని వెస్ట్ కోస్టు పేపరు మిల్లుకు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు బోగిలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. దీనిని గమనించిన గూడ్స్ డ్రైవర్ కృష్ణా కెనాల్ వద్ద రైలును నిలిపివేశారు.

వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. బోగిలో అంటుకున్న మంటలను ఫైర్ సిబ్బంది ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది.

పేపరు మిల్లు కార్మికులకు అండగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం నిరంకుశ విధానాలను వీడి కార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో రాజమండ్రిలో ఆందోళన చేపట్టనున్నామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. పేపర్ మిల్లు కార్మికులు చేపట్టిన సమ్మెను శుక్రవారం మూడోరోజుకు చేరుకుంది. దీనికి మద్దతుగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. నూతన వేతన ఒప్పందం కోసం కార్మికులు 72 గంటలుగా సమ్మె చేస్తున్నా యాజమాన్యం, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని తెలిపారు. కార్మికులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని, బాధ్యతాయుతంగా స్పందించాల్సిన యాజమాన్యం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తూ వేతనం పెంచాల్సిన అవసరం లేదనడం సిగ్గు చేటని అన్నారు. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం చివరి వేతన ఒప్పందం 2017తో ముగిసిందని తెలిపారు. గడిచిన ఏడేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు 300 నుంచి 400 శాతం పెరిగాయని తెలిపారు. ఏడాదికి రూ.200 కోట్లు నికర లాభాలు వస్తున్నట్లు గణాంకాలే చెబుతున్నాయని తెలిపారు. లాభాల్లో ఉన్నప్పటికీ కార్మికులకు యాజమాన్యం అన్యాయం చేస్తోందని వివరించారు. . సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి అరుణ్ మాట్లాడుతూ మిల్లులోని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించకపోవడం వల్లే కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి మధు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై టిడిపి, వైసిపి అభ్యర్థులు తమ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇఫ్టూ నగర కార్యదర్శి కె జోజి మాట్లాడుతూ పేపరు మిల్లు యాజమాన్యం దిగొచ్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐఎన్‌టియుసి నాయకులు మాధవ్ మాట్లాడుతూ కార్మికులు చేపట్టిన సమ్మెకు తమ యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

టిడ్కో గృహాల వద్ద నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు, నాయకులు

టిడ్కో గృహాల వద్ద నిరసన

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-గుడివాడ (కృష్ణా జిల్లా)

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిడ్కో కాలనీల వద్ద లబ్ధిదారులు నిరసన తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ.. 7400 మంది లబ్ధిదారుల బ్యాంకు రుణాలు వెంటనే మాఫీ చేయాలని, ప్రతి బ్లాక్ వద్ద బోర్‌వేసి ట్యాంక్‌కు కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్యాంకర్లతో నీరు అందిస్తే నాలుగో అంతస్తుల్లో నివసించే వృద్ధులు, గర్భిణులు చాలా అవస్థలు పడతారని తెలిపారు. కమిటీ సభ్యులు ఆర్. సంగమ్మ మాట్లాడుతూ. కాలనీలోని వారికి బ్యాంకు నోటీసులు వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఉపాధ్యక్షులు ఎం. దుర్గ మాట్లాడుతూ.. ఓట్ల కోసం వచ్చే పార్టీ నాయకులను రుణమాఫీ కోసం నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివరాం ప్రసాద్, పార్వతి, సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

డిఆర్ఐ అధికారులపై దురుసు ప్రవర్తన ఘటనలో..

సిఎం రమేష్‌పై కేసు

ప్రజాశక్తి - చోడవరం (అనకాపల్లి)

అనకాపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం.రమేష్‌పై చోడవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులపై గురువారం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి విధులకు ఆటంకం కలిగించడం, వారు సేకరించిన ఫైళ్లను లాక్కోవడం ఘటనకు సంబంధించి ఆయనతో పాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చోడవరం సిఐ బి శ్రీనివాసరావు శుక్రవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. గాంధీ గ్రామంలో బుచ్చిరాజు అనే వ్యక్తి హోల్‌సేల్ టైల్స్, మార్బుల్స్ వ్యాపారం చేస్తున్నారు. జిఎస్‌టి లెక్కల కోసం డిఆర్ఐ అధికారులు గురువారం అతని షాపునకు వచ్చారు. ఆ విషయాన్ని టైల్స్ వ్యాపారి టిడిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్.రాజుకు, బిజెపి అనకాపల్లి ఎంపి అభ్యర్థి సిఎం.రమేష్‌కు తెలిపారు. వారు వెంటనే అనుచరులతో అక్కడకు వచ్చి హడావుడి చేశారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో, డిఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఆర్‌కె సోమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సిఎం రమేష్, టిడిపి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ఎన్ఎస్ రాజు, బుచ్చిబాబు ట్రేడర్స్ యజమానులు శిలపరశెట్టి శ్రీనివాసరావు, బుచ్చిబాబు, రామకృష్ణ, మరొకరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును అనకాపల్లి డిఎస్‌పి పర్యవేక్షిస్తున్నారని, దర్యాప్తు అనంతరం వివరాలు తెలుపుతామని సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

బ్యాంకులకు ఎగనామం పెట్టిన వ్యక్తి అధికారులపై జులుం : ధర్మశ్రీ విమర్శ

బ్యాంకులకు ఎగనామం పెట్టిన అనకాపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్.. డిఆర్ఐ అధికారులపై జులుం ప్రదర్శించడాన్ని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఖండించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా జీవనం సాగిస్తున్న తమ ప్రాంతంలో సిఎం రమేష్ వైఖరి వల్ల ఫ్యాక్షన్ రాజకీయాలు వస్తాయేమోనన్న భయం నెలకొందన్నారు. తనపై తీవ్ర ఆరోపణలు చేసిన సిఎం రమేష్‌పైనా, బుచ్చిబాబు ట్రేడర్స్ యజమాని శ్రీనివాసరావు, అతని కుమార్తెపైనా పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

రోజంతా విశ్రాంతి

- వైఎస్ భారతి రాకతో ఎవ్వరినీ కలవని సిఎం
- జగన్ పిలుపు కోసం నేతల ఎదురుచూపులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం అంతా విశ్రాంతి తీసుకున్నారు. ఏడు రోజుల పాటు బస్సు యాత్ర నిర్వహించిన ఆయన గురువారం నెల్లూరుకు చేరుకున్నారు. ఆయనను గురువారం రాత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డితోపాటు పలువురు నేతలు కలిశారు. సిఎం సతీమణి వైఎస్ భారతిరెడ్డి రాకతో శుక్రవారం ఎవ్వరికి సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కేవలం రోజంతా రాష్ట్ర పార్టీ వ్యవహారాలు, బిజినెస్ అంశాలకు సంబంధించి దంపతులు చర్చించుకున్నట్లు సమాచారం. జిల్లాలో ఇటీవల వైసిపి నుంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముగ్గురు ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీని వీడారు. ప్రస్తుత అభ్యర్థుల బలాలు, బలహీనతలు పార్టీ తీసుకోబోయే చర్యలు వంటి అంశాలపై జిల్లా ముఖ్యనేతలను పిలిచి సిఎం మాట్లాడుతారని అందరూ భావించారు. ఏ ఒక్కరికీ అవకాశం దక్కలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు కోసం స్థానిక వైసిపి నేతలు ఎదురుచూసినా ఎవరికీ అవకాశం దక్కలేదు. మీడియాకు కూడా సమాచారం ఇవ్వలేదు.

నేడు 70 మందికి ఆహ్వానం..!

జిల్లాలోని 70 మంది ముఖ్యనేతలతో పాటు నియోజకవర్గానికి పది మంది చొప్పున నాయకులను శనివారం కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నియోజవర్గ పరిస్థితులపై ఒక్కొక్కరితో ఐదు నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

నేడు రోడ్‌షో, సిద్ధం సభ

శనివారం ఉదయం తొమ్మిది గంటలకు శిబిరం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో బయల్దేరుతారు. నగరంలోని మెడికవర్ సెంటర్ మీదుగా కోవూరు కాస్రోడ్డు, సున్నపుబట్టి సెంటర్, తిప్ప, గౌరవరం మీదుగా ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వరకు రోడ్‌షోలో పాల్గొంటారు. భోజన విరామం అనంతరం కావలి క్రాస్‌రోడ్డు మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకొని సాయంత్రం మూడు గంటలకు మేమంతా సిద్ధం బహిరంగ సభలో పాల్గొననున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ల పంపిణీ

- సిఎస్‌పై చర్యలు తీసుకోవాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పింఛన్ల పంపిణీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. సిఎస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘానికి శుక్రవారం లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించి లబ్ధిదారులకు పథకాలు అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం చేసిన సూచనను అధికారులు పట్టించుకోలేదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ల పంపిణీ గ్రామ సచివాలయాల వద్ద చేపట్టాలని సెర్ప్ సిఇఒ ఉత్తర్వులు ఇచ్చారని పేర్కొన్నారు. ఇంటింటికీ పెన్షన్ల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా 33 మంది పింఛనుదారులు మృతిచెందారని అన్నారు. తమ పార్టీని దోషిగా చేసి రాజకీయంగా లబ్ధి పొందేందుకు లబ్ధిదారులను 40 డిగ్రీల ఎండలో సచివాలయాలకు పిలిపించి కనీస సౌకర్యాలు కల్పించలేదని వివరించారు. సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛను అందించేలా ఆదేశాలివ్వాలని కోరారు. 33 మంది మృతికి కారణమైన అధికార పార్టీ నేతలపై, తమ పార్టీపై వైసిపి చేసిన విష ప్రచారంపైనా చర్యలు తీసుకోవాలన్నారు.

జీలో 15% ఉద్యోగులపై వేటు

బెంగళూరు : పొదుపు చర్యల్లో భాగంగా జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ (జడ్ఇఇఎల్) వరుసగా ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఇటీవల బెంగళూరు టెక్ సెంటర్‌లో పని చేసే సిబ్బందిలో 50 శాతం మందిపై వేటుకు నిర్ణయం తీసుకోగా.. తాజాగా సంస్థలో పని చేసే మొత్తం ఉద్యోగుల్లో 15 శాతం మందిని ఇంటికి పంపించాలని నిర్ణయించింది. ఇదే విషయమై గురువారం ఆ కంపెనీ బిఎస్ఇ ఫైలింగ్‌లో తెలిపింది. సిబ్బంది తొలగింపు ప్రక్రియను జీ ఎండి, సిఇఒ పునీత్ గోయాంక బోర్డులో ప్రతిపాదించారు. ఈ ప్రక్రియ కసరత్తును ఆయన వివరించారు. సాధ్యమైనంత వరకు మానవ వనరుల తగ్గించుకుని పొదుపునపై దృష్టి సారించాలనే ఉద్దేశ్యంతో ఆ కంపెనీ ఉంది.

ఆపిల్‌లోనూ 600 మంది ఇంటికి..

కాలిఫోర్నియా : ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ భారీగా ఉద్యోగులపై వేటు వేసింది. స్మార్ట్‌కారు, డిస్‌ప్లే ప్రాజెక్టుల రద్దు చేస్తున్న నేపథ్యంలో 600 మంది ఉద్యోగులను తొలగించింది. స్మార్ట్ కారు, స్మార్ట్‌వాచ్ డిస్‌ప్లే ప్రాజెక్టులను పక్కన పెట్టడంతో ఉద్వాసనలకు పాల్పడింది.

పేదల న్యాయవాది 'పులి' బలరామయ్య ఇకలేరు..!

- నేడు అంత్యక్రియలు
- సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బలరామయ్య (ఫైల్)

పేద ప్రజలకు న్యాయపరంగా ఏ కష్టమొచ్చినా తానున్నానంటూ కనిపించే వ్యక్తి పులి బలరామయ్య(86) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. కమ్యూనిస్టుగా నిబద్ధత, నిజాయితీ కలిగిన న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నారు. బాలరామయ్య 1938లో జన్మించారు. బిఎ, బిఎల్ పూర్తి చేసి న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. ఆయనకు భార్య (శారద), ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు సంజయ్ న్యాయవాద వృత్తిలో ఉన్నారు. గతంలో సర్వేపల్లిలో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పులి బలరామయ్య పోటీ చేశారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం మోహనరావు, కె అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు సందర్శించి నివాళి అర్పించారు. శనివారం ఉదయం బోడిగాడి తోటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పులి బలరామయ్య మృతి తీరని లోటు : సిపిఎం

బలరామయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ న్యాయవాదిగా పేద ప్రజల పక్షాల నిలబడి అనేక కేసులు వాదించడంతో పాటు, సిపిఎం పోరాటాల్లో అగ్రభాగాన నిలిచారన్నారు. బలరామయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఇండియా వేదిక గుంటూరు ఎంపీ అభ్యర్థిగా జంగాల : సిపిఐ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియా వేదిక నుంచి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పోటీ చేస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు తెలిపారు. గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్, సిపిఎం, ఆమ్ ఆద్మీ, ఇండియా వేదికలో ఉన్న పార్టీలు బలపరిచిన సిపిఐ గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జంగాల కుమార్ విద్యార్థి దశ నుండి ఇప్పటి వరకు అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడ్డారని తెలిపారు. సమావేశంలో సిపిఐ నగర కార్య దర్శి కోట మాల్యాద్రి పాల్గొన్నారు.

ది తెనాలి P & T ఎంప్లాయిస్ MACS LTD., తెనాలి

పాలకవర్గపు ఎన్నికల ప్రకటన

పాలకవర్గమునకు ఎన్నుకొనబడవలసిన అభ్యర్థుల సంఖ్య	: 4
ఎన్నికలు నిర్వహించబడు తేదీ	: 28-4-2024 ఆదివారం
స్థలం / సమయం	: తెనాలి హెడ్ పోస్టాఫీసు నందు ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు దాఖలు చేయు తేది	: 19-4-2024 శుక్రవారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు పరిశీలన చేయు తేది	: 20-4-2024 శనివారం ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు
నామినేషన్ పత్రములు ఉపసంహరణ తేది	: 21-4-2024 ఆదివారం వరకు

పాలకవర్గమునకు పోటీ వున్నచో ది.28-4-2024 న రహస్య పద్ధతి ద్వారా ఓటింగ్ జరుపబడును.

ఇట్లు
తెనాలి — ఎస్.వి.ఎల్.నరసింహాచార్యులు,
తేది: 6-4-2024 — ఎలక్షన్ ఆఫీసర్.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లాగార్డెన్ రోడ్, నవరంగ్‌పురా, అహ్మదాబాద్-380009.
బ్రాంచ్ ఆఫీస్: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ-520012.

ప్రీ-సేల్ నోటీసు

టు: 1) శ్రీదుర్గ స్వీట్స్, డోర్ నం.8-8-5, రైల్వే స్టేషన్ రోడ్, తెనాలి-522201, ఆం.ప్ర. **మరియు:** షాప్ నం.2, స్టేషన్ రోడ్, వార్డు-34, తెనాలి-522201, ఆం.ప్ర. **మరియు:** డోర్ నం.8-8-5/1, పాలపాతి వారి స్ట్రీట్, డివిజన్ 9, స్టేషన్ రోడ్, తెనాలి-522201, ఆం.ప్ర. **2) కడిమెల్ల నాగమణి,** డోర్ నం.8-16-8/ఎ, ఆర్.వార్డు నం.1, రాములవారి గుడి, రామస్వామిపేట్, బాలాజీరావుపేట్, తెనాలి-522201, ఆం.ప్ర. **3) సమ్మెట మాధవ రాజు,** డోర్ నం.8-16-8/ఎ, ఆర్ వార్డు నం.1, రాములవారి గుడి, రామస్వామిపేట్, బాలాజీరావుపేట్, తెనాలి-522201, ఆం.ప్ర. **4) సమ్మెట పెద్ద మద్దెలేటి రాజు (మరణించారు), 5) నాగమణి సమ్మెట,** షాప్ నం.2, స్టేషన్ రోడ్, వార్డు-34, తెనాలి, ఆం.ప్ర.-522201. **6) సమ్మెట జయమ్మ,** నివాసం: డోర్ నం.8-16-8/ఎ, ఆర్ వార్డు నం.1, రాములవారి గుడి, రామస్వామియపేట్, బాలాజీరావుపేట్, తెనాలి-522201, ఆం.ప్ర. **7) కంపరాజు శాంతి,** డోర్ నం.8-16-8/ఎ, ఆర్ వార్డు నం.1, రాములవారి గుడి, రామస్వామియపేట్, బాలాజీరావుపేట్, తెనాలి-522201, ఆం.ప్ర.

డియర్ సర్/మ్యాడం,

విషయం: ముందస్తు అమ్మకపు ప్రకటన

రెఫరెన్స్: శ్రీ దుర్గ స్వీట్స్ పేరున **ఖాతా నం.లు 5733120-10917999-12892368**

1. మీరు హామీచూపిన పై చెప్పిన సదుపాయం పొంది, **లోన్ ఖాతా నం.లు 5733120-10917999-12892368** పరిధిలో మీరు ఒక రుణ సదుపాయం పొందియున్నారు. మీరు ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ తాకట్టుపెట్టినవి ఇందు దిగువ ప్రత్యేకంగా వివరించబడినవి.
2. రికార్డుల ప్రకారం, రుణానికి సంబంధించిన వడ్డీ వాయిదాలు & అసలు ను చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు మరియు మీ రుణ ఖాతా అనునది నాన్-పెర్ఫామింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మీరు తదుపరి జాగ్రత్త వహించవలసింది ఏమనగా, దానిననుసరించి చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలుతో **07.03.2022** నాటికి **రూ.37,90,701/- లు (రూపాయలు ముప్పై ఏడు లక్షల తొంబై వేల ఏడు వందల ఒకటి మాత్రమే)**ల కొరకు చెల్లించవలసిందిగా కోరుతూ సెక్షన్ 13(2) క్రింద మిమ్ములను **07.03.2022న డిమాండ్ నోటీసు** జారీచేశాము.
3. అయితే, పై సదరు నోటీసుకు మీరు స్పందించక, పోవడంతో **తేది: 16.05.2022 నాటి స్వాధీనతా ప్రకటన** ఆధారంగా పై చెప్పిన ఆస్తిని లాంఛనప్రాయ స్వాధీనంచేసుకున్నాము మరియు **29.03.2024**న ఆస్తిని **భౌతిక స్వాధీనంచేసుకున్నాము.**
4. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 సబ్-రూల్ (5)(6)తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పేరు పేర్కొన్న ఆస్తిని స్వాధీనంచేసుకున్నామని మీరు తదుపరి జాగ్రత వహించండి, పేరు చూపిన ఆస్తిని ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకానికి ముందుకుసాగుతాము: ఇప్పుడు మీ రుణ ఖాతా పై మీ మిగతా పూర్తి బకాయి **31.03.2024** నాటికి **రూ.54,41,416/-**గా దయచేసి గమనించండి మరియు ఈ నోటీసు తేదీ నుండి **30 రోజుల్లోగా రూ.54,41,416/-లను** చెల్లించవలసిందిగా మిమ్ములందరినీ కోరబడుచున్నది, విఫలం చెందిన పేరుగల ఏదైతే స్థిరాస్తిని **బహిరంగ వేలం** ద్వారా విక్రయించబడుతుంది.
5. షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8) తో చదువబడే ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5)&(6) క్రింద దీనిని దయచేసి నోటీసుగా భావించగలరు, ఏదైతే అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో మీ రుణ ఖాతా పై మిగతా మొత్తాలను రికవరీ చేయుల కొరకు తాకట్టుపెట్టిన ఆస్తిని అమ్మకానికి పెట్టబడుతుంది, ఏదైతే దయచేసి గమనించగలరు.

సెక్యూరిటీస్-1 యొక్క షెడ్యూలు

1వ ఐటెం: గుంటూరు జిల్లా, తెనాలి సబ్-రిజిస్ట్రీ, తెనాలి మున్సిపాలిటీ, టి.ఎస్.నం.8/4బి, 8/6ఎ, బ్లాక్ నం.1, వార్డు నం.2లో గల నిర్మించిన ఇంటితోపాటు రెండు ఐటెంలు కలిగియున్న 90చ.గ.లు +2వ ఐటెం 24-66= విస్తీర్ణం 114-86చ.గ.లు లేదా 95-86చ.మీ.లు, సరిహద్దులు: డోర్ నం.8-16-8, మొదటి ఐటెం: 114-66చ.గ.లు (75-24చ.మీ.). **సరిహద్దులు: డోర్ నం.8-16-8: ఉత్తరం:** తులిశెట్టి సాంబశివ రావు ఆస్తి, **దక్షిణం:** గిట్టి రాధా కృష్ణ మూర్తి ఆస్తి, **తూర్పు:** ఉమ్మడి దారి, **పడమర:** తులిశెట్టి సాంబశివ రావు ఆస్తి.

సెక్యూరిటీస్-2 యొక్క షెడ్యూలు

రెండవ ఐటెం: పూర్తి విస్తీర్ణం 74చ.గ.లకుగాను 24-66గ.ల విడదీయలేనిభాగం. **సరిహద్దులు: డోర్ నం.8-16-8 దగ్గర: ఉత్తరం:** తులిశెట్టి నారాయణ రావు ఆస్తి, **దక్షిణం:** గిట్టి రాధాకృష్ణ మూర్తి ఆస్తి, **తూర్పు:** మున్సిపల్ స్ట్రీట్ అనగా.,రామమందిరం వీధి, **పడమర:** 1వ ఐటెం మరియు తులిశెట్టి అనిల్ కుమార్‌చే విక్రయించబడిన ఆస్తి.

తేది: 31.03.2024 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: తెనాలి — హెచ్‌డిబి ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015, మరియు దాని బ్రాంచ్‌లలో ఒకటైన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఏ, ఫ్లాట్ నెం: 43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 — స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని కోరుతూరుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(ల)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనది. సెక్యూర్డు అసెట్స్ విమోచానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) క్రింద రుణగ్రహీత శ్రద్ధను ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరపదలచిన వారు హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి దిగువ పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర.సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు/లాన్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	**1) శ్రీ మల్లేశ్వరరావు దార్ల, 2) శ్రీమతి నాగలక్ష్మి దార్ల, భర్త మల్లేశ్వరరావు దార్ల, నివాసం:** డోర్ నెం:11-92/126, హృదయ కాలనీ, వాగు కాలనీ, నున్న, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521212. **LAN NO. AP/VWD/VJDA/A000000460**	**08.01.2024 & 22.12.2023**న వడ్డీతోపాటుగా **రూ.23,94,045/-** (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై నాలుగు వేల నలభై ఐదు మాత్రమే).	**04.04.2024**
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): ఆర్ఎస్ నెం.359/1, ప్లాట్ నెం.10, నున్న గ్రామ పంచాయతీ ప్రాంతం, నున్న గ్రామం, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్-డిస్ట్, విజయవాడ, పశ్చిమ రిజిస్ట్రేషన్ జిల్లా, కృష్ణా జిల్లా లోని అసిస్ట్ నెం.4276తో 169.4 చ.గ.లు లేదా 141.64 చ.మీ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి బిల్డింగ్ నెం.11-92/126 మొత్తం భాగం, అన్ని సులభతర హక్కులతోపాటు: సరిహద్దులు: తూర్పు: కొంత వరకు కాలువ మరియు కొంత మేరకు 12 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.4, 5, 6 సైటు, ఉత్తరం: 30అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.9		
2	**1) శ్రీమతి వెంకట రత్నం దండుగుల, భర్త చెంచయ్య, 2) శ్రీ. వీర రాజు దండుగుల, 3) శ్రీ. వీరయ్య దండగుల, నివాసం:** డోర్ నెం.41-29/4-70, రాణిగారి తోట, కృష్ణాలంక, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-520013. **LAN NO. AP/VWD/BENZ/A000000321**	**20.11.2023 & 16.10.2023**న వడ్డీతోపాటు **రూ.14,12,933/-** (రూపాయలు పద్నాలుగు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల ముప్పై మూడు మాత్రమే) .	**04.04.2024**
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): ఎన్.టి.ఎస్ నెం.368/3, 369/1, రెవెన్యూ వార్డ్ నెం.10, ఎల్‌పి నెం.11/85, ప్లాట్ నెం.260, బ్లాక్ నెం. ఎఫ్, పాత అసిస్ట్ నెం.27713 0/1371, కొత్త అసిస్ట్ నెం.237194, డోర్ నెం.41-28-79, బ్లాక్ నెం.11, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు ఎస్ఆర్ఓ పటమట క్రిష్ణ జిల్లాలోని లిమిట్స్‌లోపు 72.0చ.గ.లు లేదా 60.0చ.మీ.ల విస్తీర్ణంతో బిల్డింగ్ యొక్క గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తు మొత్తం భాగం, సరిహద్దులు: షెడ్యూల్: తూర్పు: పి.వెంకటేశ్వర్లు ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: చి.వెంకట లక్ష్మి ఆస్తి, ఉత్తరం: జి.పెద్ద లక్ష్మయ్య ఆస్తిజ		
3	**1) శ్రీ.విశాల్ సేథియా తండ్రి మోహన్ లాల్జీ సేథియా, 2) శ్రీమతి వనితా సేథియా, నివాసం:** డోర్ నెం: 11-12-3, మేకల వారి వీధి, కొత్తపేట, వన్ టౌన్, విజయవాడ, కృష్ణ, ఆం.ప్ర-520001 **LAN NO. AP/VWD/VJDA/A000000449**	**20.11.2023 & 13.10.2023**న వడ్డీతోపాటు **రూ.40,21,871/-** (రూపాయలు నలభై లక్షల ఇరవైఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై ఒక్కటి మాత్రమే)	**04.04.2024**
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): షెడ్యూల్ ఏ: కృష్ణా జిల్లా, నున్న ఉప జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ ప్రాంతం, నున్న గ్రామం, ఆర్ఎస్ నెం.431/11, సమీప డోర్ నెం.1-11, డోర్ నెం.2-150/304, "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ తో 1608చ.గ.ల విస్తీర్ణం, సరిహద్దులు: తూర్పు: గుంటక మోహన రెడ్డి ఆస్తి, దక్షిణం: బొంతు శ్రీనివాస రెడ్డి ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: కొంత విస్తీర్ణపు ఉమ్మడి మార్గం& కొంత విస్తీర్ణం బొంతు సుబ్బారెడ్డి. ఈ సరిహద్దుల్లో "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌తో 1608చ.గ.ల విస్తీర్ణపు స్థలం. షెడ్యూల్ బి: టు వీలర్ పార్కింగ్ మరియు అన్ని ాపకరణాలతోసమా 150చ.అ.ల విస్తీర్ణపు స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు ామ్మడి ఏరియాతోసహా 1250చ.అ.ల ప్లింత్ ఏరియాతో "అయోధ్యాస్ బొంతు విజయ రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ యొక్క 3వ అంతస్తులోని ఒక ఫ్లాట్ నెం.304తో పాటుగా 1608చ.గ.లకుగాను 55.0చ.గ.లు లేదా 45.98చ.మీ.ల విస్తీర్ణపు సైటు యొక్క విడదీయలేని మరియు పేర్కొబడని భాగం. సరిహద్దులు: తూర్పు: మెట్లు మరియు ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ాత్తరం: ఉమ్మడి కారిడార్.		

తేది: 06-04-2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

MOTILAL OSWAL HOME LOANS
మోతీలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : మోతీలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025.
ఇ మెయిల్: hfquery@motilaloswal.com,
సిఐఎన్ : U65923MH2013PLC248741

సవరణ

30.03.2024న ఈ వార్తా పత్రికలో ప్రచురించిన ఇ-వేలం కం అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసుకు సూచన. సంబంధిత రుణగ్రహీత **గంగన గుంట రేణుక (ఎల్ఎఐఎన్ : LXGUN00118-190072 828** దయచేసి ఈ వేలం నోటీసులో కొత్త రిజర్వు ధర **రూ.19,00,000/- కి** బదులుగా **రూ.16,50,000/- , ఇఎమ్‌డి రూ.1,65,000/-గా** చదువగలరు.
మిగిలిన వివరాలు అదే విధంగా ఉన్నాయి
సం/- అధీకృత అధికారి

సంపాదకీయం

అయ్యో పింఛనుదార్లు!

రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం క్షంతవ్యం కాదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్ధిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూవున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టు లో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వోద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌ఛైర్‌కు పరిమితమైనవారు వగైరాలకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం. ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం.

గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్ధిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి.

రాష్ట్రంలో ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్‌ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి తప్ప తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. ఇంకా ఇవ్వవలసిన లబ్ధిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటుంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్ధిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు ప్రభుత్వం ఇప్పుడే నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు.

మహనీయుల మాట



దోపిడీ నుండి విముక్తి, సోషలిజం అన్నవి కేవలం పడికట్టు పదాలు మాత్రమే కాదని, రాజకీయాధికారం కోసం కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ మరువరాదు.

- బి.టి. రణదివె,

మార్క్సిస్టు సిద్ధాంతవేత్త, పోరాటయోధుడు.

జననం :19.12.1904 మరణం : 6.4.1990

ఆ దానవ పాలన సాగనిద్దామా కామ్రేడ్?

సమాధానం



వి. రాంభూపాల్

తలలో పేలున్నాయంటే, తలకు కొరివి పెట్టుకో అన్నాడట మతిలేని నీతికారుడు. అలా వుంది మార్చి 27న ఆంధ్రజ్యోతి పత్రికలో సి.మేఘనాథరెడ్డి రాసిన 'ఈ దానవ పాలన అంతానికి సహకరిద్దాం కామ్రేడ్స్' వ్యాసం. పదేళ్ళ తర్వాత కూడా రాజధాని లేకుండా, పోలవరం పూర్తి కాకుండా, ప్రత్యేక హోదా అమలు కాకుండా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా దశాబ్దం క్రితం శంకుస్థాపన చేసిన కేంద్ర సంస్థలు ఇప్పటికీ పూర్తి కాకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన మూల 'రాక్షసి'తో కలిసి, పిల్ల 'రాక్షసి' మీద పోరాడడం ప్రధానమట! అందుకు గొప్ప అవకాశం వచ్చిందట! దాన్ని అందిపుచ్చుకోవాలట!! గతంలో బిజెపి-జనసేనతో అతికి, తర్వాత చితికి, మరల ఇప్పుడు కుదర్చుకున్న పొత్తు ఎందుకని టిడిపి ఇంటా, బయటా వస్తున్న ప్రశ్నలకు జవాబు చెప్పుకోలేక కమ్యూనిస్టులపై అక్కసు వెళ్లగక్కడం తగునా?

'కపటం లేని మంచివాళ్ళు కమ్యూనిస్టులు', కాకపోతే 'ఆచరణాత్మకమైన ఎత్తుగడలు లేని వార'ట. ఆయన దృష్టిలో కమ్యూనిస్టు పార్టీల 'వ్యూహం - ఎత్తుగడల'కు ఎన్నికల ఎత్తుగడలకు తేడా లేదన్నట్లు భ్రమింపచేయాలని చూశారు. అత్యధికమంది నిరుపేదలను పీల్చి పిప్పి చేసి, కొద్దిమంది సంపన్నులు కుబేరులు అవుతున్న ఈ దోపిడీ వ్యవస్థను మార్చాలన్నది కమ్యూనిస్టుల లక్ష్యం. అందుకు ఒకవైపు పోరాటాల ద్వారా ప్రజల చైతన్యాన్ని పెంచడం, మరోవైపు శత్రువులు వారి అవసరాల కోసం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుంటూ తక్షణ లక్ష్యాన్ని సాధించడానికి ఆచరణాత్మక విప్లవ ఎత్తుగడలు రూపొందిచుకోవడం స్థూలంగా కమ్యూనిస్టు పార్టీల విధానం. కానీ ఈయన మాత్రం వ్యూహం-ఎత్తుగడలు అంటే ఎన్నికల పొత్తులు అని నమ్ముతూ, అలా నమ్మనందుకు కమ్యూనిస్టులను నిందిస్తున్నాడు. 'రాష్ట్రానికి, రాష్ట్రానికి రాజకీయాల్లో తేడాలు వుంటాయనే' 'దేశమంతా 'ఇండియా' కూటమిగా కాంగ్రెస్‌తో కలిసి ఊరేగుతున్నా, కేరళలో దానికి ప్రత్యర్థిగా నిలబడింది' కమ్యూనిస్టులు అందుకేనట. ఏ రాష్ట్రంలో ఏ రాజకీయ పరిస్థితులు వున్నా దేశ ప్రజల ఐక్యతకు, జాతి సంపదకు అత్యంత ప్రమాదకారిగా మారిన బిజెపిని ఓడించడమనే తక్షణ లక్ష్యం ఈయనకు 'కాంగ్రెస్‌తో కలిసి ఊరేగుతున్న'ట్లు కనిపిస్తున్నది. మోడీ టెర్రరిస్టు, దేశంలో వుండడానికి అర్హుడు కాదు. ఈసారి గెలిస్తే ముస్లింలకు ఓటు హక్కు కూడా వుండదన్న చంద్రబాబు అదే మోడీతో కలిసి తిరగడాన్ని ఏమనాలి మేఘనాథా?

జగన్ ప్రభుత్వం ఈ ఐదేళ్ళలో అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం, దాని నాయకత్వంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమరశీల ప్రజా, కార్మిక ఉద్యమాలు మేఘనాథరెడ్డికి కనిపించకపోయి వుండవచ్చు కాని, ప్రజలందరికి తెలుసు. వైసిపి పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం నిర్బంధాలను, అక్రమ కేసులను ఎదిరించి వేలాదిమంది పేదలు, అంగన్‌వాడీ, మున్సిపల్, ఇతర కార్మికులు చేసిన పోరాటాలు ఆంధ్ర రాజకీయాలను ఎంతో ప్రభావితం చేశాయి. సాకులు చెప్పి పెత్తనానికి గులాంగిరి చేయడం కాదు, పోరాడడంలోనే తెలుగు పౌరుషం ఉందని ఈ పేదలు చాటిచెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా ఉద్యమాల మీద క్రూరంగా అణచివేతకు పాల్పడే ధైర్యాన్ని జగన్ ప్రభుత్వానికి ఇచ్చింది మోడీ కాదా! శతాబ్ద కాలం నాడు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చింది ఎవరు? వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన రైతులను నిరంకుశంగా అణచి వేయాలని చూసింది ఎవరు? హక్కుల గురించి మేధావులను, పీడిత పక్షపాతులను కాల్చి చంపింది, సంవత్సరాల కొద్ది జైళ్లలో నిర్బంధించింది ఎవరు? ప్రతిపక్ష పార్టీల నేతలను జైళ్లలో పెడుతున్నది ఎవరు? ఇలాంటి క్రూరత్వం నుండే కదా జగన్ లాంటి వారు ప్రేరణ పొందింది, అణచివేతకు తెగబడింది. అందుకే రాష్ట్రం అభివృద్ధి కావాలంటే కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ఓడిపోవాలని సిపిఎం పార్టీ చాలా కాలం క్రితమే పిలుపు నిచ్చింది. టిడిపి, జనసేన, రాష్ట్రం లోని వివిధ పార్టీలు, సంస్థలు, మేధావు లు కలిసి రావాలని సిపిఎం పదేపదే విజ్ఞప్తులు చేసింది. ప్రజా ప్రణాళికను విడుదల చేసింది. వివిధ ప్రాంతాల్లో సభలు, సదస్సులు జరిపింది. వీటిలో కొన్నిచోట్ల తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు. ఇంత క్లియర్‌గా 'రూట్ మ్యాప్' అందిస్తే దాన్ని కాదని టిడిపి, జనసేన పార్టీలు బిజెపి పంచన చేరాయి. 'బిజెపిని వైసిపిని రెండిటినీ ఓడించమని....తెలుగుదేశం, జనసేన లాంటి బలమైన పార్టీలకు ఒక రూట్ మ్యాప్' ఇవ్వకుండా 'మీరు బిజెపి బుట్టలో పడ్డారు, మోడీకి లొంగిపోయారు' అని శాపనార్థాలు పెట్టడం సరైనదేనా అని అడగడం ఎవరిని రక్షించడానికి?

'1985 ఎన్నికల్లో ఎన్టీఆర్‌తో ఒక పక్క బిజెపిని మరోపక్క మనల్ని పెట్టుకుని ఎన్నికలకు వెళ్తే మనమూ కలిసి నడిచాం' కదా అని మరో వాదన. ఆనాటి బిజెపి, ఈనాటి బిజెపి బలం ఒకటేనా? గత పది సంవత్సరాలుగా దేశాన్ని వినాశనం వైపు, రేపు ఎన్నికల్లో గెలిస్తే దేశ ఐక్యతకు మూలమైన రాజ్యాంగాన్నే మారుస్తామంటున్న బిజెపి ప్రమాదాన్ని తక్కువ చేసి మాట్లాడటం ఎంత కపటత్వం? ఎన్టీఆర్‌ను అప్రజాస్వామికంగా కూలగొట్టిన నాటి కేంద్ర కాంగ్రెస్ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడే చారిత్రక సందర్భానికి, నేడు కేంద్ర బిజెపి నియంతృత్వానికి అవమానకరంగా లొంగిన సందర్భానికి ముడిపెట్టి చూడడంలోనే ఈయన వక్రబుద్ధి అర్థమవుతుంది. తర్వాతి కాలంలో ఎన్టీఆర్ బిజెపిని వ్యతిరేకించి కేంద్రంలో ప్రతిపక్షాలతో కలిసి పనిచేసిన విషయం మేఘనాథుడి మేధస్సులో ఎలా లేకుండా పోయింది? సిపిఎం ఎన్నడూ అనని మాటను సిపిఎం ప్రకటనగా చెప్పే సాహసం చేశారు. 'ఒంటరిగా పోటీ చేసినా తెలుగుదేశం గెలుస్తుందనీ, జైలుకు పంపుతామని భయపెట్టి బిజెపి బలవంతంగా పొత్తు పెట్టుకుందని సిపిఎం వాళ్ళు ప్రకటన చేశారు' అని అబద్ధాన్ని రంగరించారు. ఏ పార్టీ గెలుస్తుందనే జోతిష్యం చెప్పడం సిపిఎం విధానం కాదు. మోడీ మోనార్కియిజం గురించి ఆంధ్రజ్యోతి పత్రికలో గత ఆదివారం ఆర్.కె. రాసిన వ్యాసం చదవబ్బా!

> **'1985 ఎన్నికల్లో ఎన్టీఆర్‌తో ఒక పక్క బిజెపిని మరోపక్క మనల్ని పెట్టుకుని ఎన్నికలకు వెళ్తే మనమూ కలిసి నడిచాం' కదా అని మరో వాదన. ఆనాటి బిజెపి, ఈనాటి బిజెపి బలం ఒకటేనా? గత పది సంవత్సరాలుగా దేశాన్ని వినాశనం వైపు, రేపు ఎన్నికల్లో గెలిస్తే దేశ ఐక్యతకు మూలమైన రాజ్యాంగాన్నే మారుస్తామంటున్న బిజెపి ప్రమాదాన్ని తక్కువ చేసి మాట్లాడటం ఎంత కపటత్వం? ఎన్టీఆర్‌ను అప్రజాస్వామికంగా కూలగొట్టిన నాటి కేంద్ర కాంగ్రెస్ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడే చారిత్రక సందర్భానికి, నేడు కేంద్ర బిజెపి నియంతృత్వానికి అవమానకరంగా లొంగిన సందర్భానికి ముడిపెట్టి చూడడంలోనే ఈయన వక్రబుద్ధి అర్థమవుతుంది.**

బిజెపితో పొత్తు కోసం ఢిల్లీలో చంద్రబాబు మూడు రోజులు పడిగాపులు కాసింది, శివరాత్రి రోజు కూడా జాగరణ చేసింది 'ఎన్నికల కమిషన్ సహకారం కోసమే కదా చంద్రబాబు వెంపర్లాట'ట. అదీ అసలు విషయం. బిజెపితో వుంటే కేంద్ర ఎన్నికల కమిషన్ సహకరిస్తుంది, అది సహకరిస్తే అధికారం వస్తుంది. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేసే కేంద్ర నిరంకుశ విధానాన్ని ఎదిరించలేక, దానికి లొంగిపోయి 'అది అర్థం చేసుకునే పాటి రాజకీయ పరిణతి మనకు లేదా?' అని ప్రశ్నించడమే ఈయన పరిణతికి నిదర్శనం. ఎవరెన్ని సాకులు చెప్పినా జగన్, చంద్రబాబు బిజెపికి తోడుగా నిలిచింది కేసుల భయంతోనే అనేది ఆంధ్ర జనమెరిగిన సత్యం. కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వుండడాన్ని 'ఒక జోగి మరొక జోగే కాదు. కాంగ్రెస్‌ను కలుపుకుని ఎందరు జోగులు రాసుకున్నా రాలేది బూడిదే' అంటున్నారు. తెలుగుదేశం-జనసేన పార్టీలు బిజెపితో రాసుకుంటే ఏ సుగంధ పరిమళాలు రాలతాయో చిలకలూరిపేట సభలో మోడీ మాట్లాడిన తర్వాత ప్రజలందరికీ అర్థమయ్యింది. తమరికి అర్థం కాలేదా అయ్యా? ఈసారి వైసిపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 'జనసేన-తెలుగుదేశం పార్టీలు నామరూపాలు లేకుండా పోతాయ'ట 'వారు పోయిన తర్వాత మనమూ, మన ప్రజాసంఘాలు ఎలా మనుగడ సాగిస్తాయో' అని ఈయన మదనపడిపోయారు. ఆ పార్టీల సంగతేమో కానీ మోడీ లాంటి, జగన్ లాంటి వారిని ఎదిరించి ప్రపంచ చరిత్ర గతిని, దేశ స్వాతంత్రోద్యమ దిశను, ఆంధ్ర రాష్ట్ర రాజకీయ పంథాని మార్చిన వీరోచిత చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు తాటాకు చప్పుళ్ళకు భయపడవు.

'రాష్ట్రం అప్పుల్లో ఉంది, అభివృద్ధి కావాలి. అందుకు కేంద్ర సహకారం వద్దా' అంటున్నారు. 2014 నుండి 2018 జూన్ వరకు ఆ సహకారం కోసమే కదా కేంద్ర, రాష్ట్ర క్యాబినెట్లలో ఈ రెండు పార్టీలు ఇద్దరు చొప్పున మంత్రులు వున్నది. అప్పుడు ఎన్ని నిధులు వచ్చాయి, ఎంత అభివృద్ధి చెందిందో గాని అప్పటి కేంద్ర టిడిపి మంత్రి ఇప్పుడు బిజెపి నాయకుడిగా మారిన విషయం సజీవ సాక్ష్యం కదా! "నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసింది. ఆంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బ తీయవద్దు, మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే వారికి ఎలా గుణపాఠం చెప్పాలో మాకు బాగా తెలుసు, మీరు మీ మార్గాన్ని సరిదిద్దుకోకపోతే ఆంధ్రప్రదేశ్ నుండి మీ పార్టీ పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుంది" అని 2019 ఫిబ్రవరి 10న ఢిల్లీలో నల్ల చొక్కా వేసుకుని చంద్రబాబు మోడీని హెచ్చరించిన విషయం ఆంధ్రులు ఎలా మరచిపోతారప్పా! కేంద్ర ప్రభుత్వ పత్రికా ప్రకటనలు (బిజెపి పార్టీ ప్రకటనలు కాదు) కమ్యూనిస్టు పత్రికలు ప్రచురించడాన్ని తప్పు పట్టి, ఈ ప్రకటనల ప్రచురణను...చంద్రబాబు మోడీతో కలవడాన్ని ఒకటే అని నమ్మమంటున్నారు. ఈయన సందర్భశుద్ధి లేని 1967 నాటి జనసంఘ్ ఉదాహరణ తెచ్చారు. నాటి యు.పి, బీహార్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడిననాడు జనసంఘ్‌తో గానీ, దాని భాగస్వామ్యం వున్న రాష్ట్ర ప్రభుత్వాల పార్టీలతో గాని సిపిఎం ఎలాంటి పొత్తులు పెట్టుకోలేదు. వక్రబుద్ధితో చరిత్రను వక్రీకరిస్తే ఎలా? 'కాంగ్రెసుకు వ్యతిరేకంగా పుట్టిపెరిగిన మనం ఇప్పుడు కాంగ్రెస్‌తోనే జత కడుతున్నాం' అంటున్న మేఘనాథరెడ్డి టిడిపి ఎవరికి వ్యతిరేకంగా పుట్టి పెరిగిందో, చంద్రబాబు ఒకనాడు ఏ కూటమి చైర్మన్‌గా ఢిల్లీలో చక్రం తిప్పారో మరచి పోయినట్లున్నారు.

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు బిజెపి ఎంత ప్రమాదకారో తాజాగా వెలుగులోకి వచ్చిన ఎన్నికల బాండ్ల విధానం బట్టబయలు చేస్తున్నా...నిస్సిగ్గుగా వారి పంచన చేరిన వారిని ప్రశ్నించకుండా...ప్రజల బాగు కోసం, విధానాల కోసం, విలువల కోసం జీవితాలను త్యాగం చేస్తున్న కమ్యూనిస్టులపై నిందలు వేయడం తగదు.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

రాష్ట్రాల రుణాలపై కేరళ సహేతుక పోరాటం

విశ్లేషణ

లేఖా చక్రవర్తి

బాలమురళి. బి

> **రాష్ట్రం నికరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దృఢమైన పర్యావరణ హితమైన విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ కీలకం. బడ్జెట్‌లో సముచితమైన కేటాయింపులతో అనువర్తిత సమాచారం అనుసంధానం చేయవలసి వుంటుంది. ఫైనాన్స్ కమిషన్‌తోనూ న్యాయమైన సంప్రదింపులు జరపాల్సి వుంటుంది, దేనికిఎంత ప్రాధాన్యతనివ్వాలనే అంశంతో సహా జరపాల్సిన ఈ సంప్రదింపుల ద్వారానే రాష్ట్రానికి ద్రవ్య బదలాయింపులు క్రమానుగతంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. పదహారవ ఫైనాన్స్ కమిషన్‌తో పునఃసంప్రదింపులు ప్రారంభించవవలసి వుంటుంది. జనాభా పరివర్తన, రాష్ట్రంలోకి వెలుపలికి కొనసాగే వలసల తీరు వాతావరణ మార్పుల సంక్షోభం వంటివాటి నిర్దిష్టమైన ప్రత్యేక సమస్యలను గమనంలో వుంచుకుని ఈ చర్చలు సాగాలి.**



కేంద్ర రాష్ట్ర సంబంధాల చర్చలో ప్రభుత్వ రుణ నిర్వహణ సమస్య అంతకంతకూ ఎక్కువగా దృష్టినాకర్షిస్తున్నది. ఇటీవల కేంద్రం పదహారవ ఆర్థిక సంఘాన్ని నియమించడం ఇందుకు నేపథ్యంగా వుంది. రాష్ట్రాలు నికరంగా తీసుకునే రుణంపై కేంద్రం నిర్ణయించిన పరిమితిని సవాలు చేస్తూ కేరళ రాష్ట్రం సుప్రీం కోర్టులో కేసు వేసింది. భారత దేశంలో లోట్లు, రుణాలకు సంబంధించిన అసమాన ద్రవ్య నియమాలను ఈ తాజా పరిణామాలు గట్టిగా ముందుకు తెస్తున్నాయి. ఈ అంశాన్ని చాలా విస్తృతంగా చర్చ చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే రుణం లోటు పరస్పర సంబంధాలు ఎలా వుండాలనేది ఈనాడు కేంద్ర రాష్ట్రాల ఆర్థిక సంబంధాల్లో అతి కీలకమైన ఏకైక సమస్యగా తయారైంది.

కోవిడ్-19 అనంతర కాలపు ద్రవ్య వ్యూహంలో ద్రవ్యలోటు జిడిపిలో 3.5 శాతం వుండాలని భావించడమైంది. మరో 0.5 శాతం విద్యుత్ రంగ సంస్కరణలతో ముడి పెట్టారు. ప్రభుత్వ సాధారణ రుణం జిడిపిలో 60 శాతం, కేంద్ర రుణం 40 శాతంగా నిర్ణయమైంది. కేరళ ప్రభుత్వం చేయవలసిన చెల్లింపుల మొత్తం 2024-25లో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో (జిఎస్‌డిపిలో) 36.9 శాతంగా వున్నాయని బడ్జెట్ అంచనాలు చెబుతున్నాయి. అయితే ఇది చెల్లింపుల క్రమంలో మరింత పెరిగే అవకాశం ఎంతమాత్రం లేదు. ఎందుకంటే కేరళ తీసుకున్న అప్పులలో ఎక్కువ భాగం 2025 లోగా చెల్లించే అవకాశముంటుంది. ఈ సమయంలో చూస్తే తెలంగాణ అప్పు చెల్లింపుల గడువు మరింత ఎక్కువగా వుంది. తీసుకున్న అప్పులో 39.9 శాతం మళ్లీ కొత్త అప్పుగా మార్చుకుని ఒప్పందం చేసుకోవడానికి 2063 వరకూ సమయం వుంది. అదే కేరళ విషయంలో అది 14.7 శాతంగా వుంటుంది.

రాబడిలో స్థిరత్వం ఎలా?

రాబడిలో స్థిరత్వం అనేది ప్రభుత్వ వ్యయ ప్రణాళికకు ప్రాతిపదికగా వుంటుంది.కేరళ స్వంత పన్ను రాబడి మొత్తం రాబడిలో 48 శాతంగా వుంది. ఇక లాటరీలతో సహా పన్నేతర రాబడి 12 శాతంగా వుంది. ఇటీవలనే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ద్రవ్య సంబంధమైన అంచనాల చిత్రం ప్రచురించారు. అలాగే 2023లో వాస్తవంగా వచ్చిన వాటినీ పొందుపర్చారు. 2023 లెక్కల ప్రకారం ద్రవ్య సంబంధమైన నిర్వహణ నైపుణ్యం (అంటే బడ్జెట్ అంచనాలలో వాస్తవ సంఖ్యలు సరిపోలడం) పన్ను ఆదాయం విషయంలో 57.23 శాతం వుంది. కానీ జిఎస్‌టి విషయంలో ఈ లెక్క 2023కు అంతకు ముందు ఏడాది కన్నా మెరుగ్గా వుంది. 54.21 నుంచి 56.30 శాతానికి పెరిగింది.

ప్రభుత్వాల మధ్య ద్రవ్య లావాదేవీలలో తీవ్ర హెచ్చుతగ్గులు ఆందోళన కలిగిస్తున్నాయని కేరళ ప్రభుత్వం పేర్కొంది. ఏళ్లు గడిచేకొద్దీ కేరళతో సహా కొన్ని రాష్ట్రాలకు కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే వాటా క్షీణిస్తున్నది. కేరళకు ఫైనాన్స్ కమిషన్ నుంచి సంక్రమించే వాటా 13వ ఫైనాన్స్ కమిషన్ నాటికి 2.341 శాతం వుంటే 14వ ఫైనాన్స్ కమిషన్‌లో 2.5 శాతానికి పెరిగింది. కానీ 15వ కమిషన్ నాటికి అది కేవలం 1.925 శాతం దగ్గరే వుండిపోయింది.

15వ ఫైనాన్స్ కమిషన్ పన్ను బదలాయింపు ఫార్ములాను ఇలా నిర్ణయించింది. జనాభా (15 శాతం), విస్తీర్ణం (15 శాతం), ఆదాయ వ్యత్యాసం (45 శాతం), జనాభా పరివర్తన (12.5 శాతం), అటవీ పర్యావరణ అంశాలు (10 శాతం), పన్ను పెంపుపై కృషి (2.5శాతం), పన్ను రాబడుల బదలాయింపు సందర్భంలో తలసరి ఆదాయంలో రాష్ట్రాల వారీ దూరం అనే అంశానికి ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధి చెందుతున్న కేరళ వంటి రాష్ట్రాలకు నష్టదాయకంగా పరిణమిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ద్రవ్య బదలాయింపులో సమానతకూ సమర్థత అనే అంశాల మధ్య వివాదానికి దారితీస్తుంది. పేద రాష్ట్రాలు సంపన్న రాష్ట్రాలను అందుకునే విధంగా ఆర్థిక మేళవింపు జరగాలన్నదే కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ప్రధాన చింత అయినట్టయితే వ్యత్యాసానికి లెక్కింపు వేయడం సరైందవుతుంది. ఇక్కడ జరిగింది వేరు.

మౌలిక సదుపాయాల వృద్ధి

ఈ ఆందోళనలు ఒకవైపున వుండగా ప్రజా ఫైనాన్స్ రంగంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం ద్వారాపన్ను కృషి పెంచడమనేది కీలక ప్రాధాన్యత సంతరించుకుంటుంది. అధికతర ప్రభుత్వ రుణం నిరంతరాయంగా స్థూల పెట్టుబడి కల్పనతో అనుసంధానం చేయాలి. ప్రత్యక్ష డిజిటల్ సామాజిక రంగాల్లో ఇది జరగాలి. యుద్ధాలు సంక్షోభాల సమయంలో ఆహార ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోతుంది. ఎందుకంటే సరఫరా గొలుసు విచ్ఛిన్నమవడమే దీనికి కారణమవుతుంది. ఇంధన ధరలు కూడా విపరీతమైన ఒడుదుడుకులకు గురవుతాయి. అందువల్ల ఆహార భద్రతా చర్యల కొనసాగింపు కీలకమవుతుంది. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ద్రవ్య విధానం ముఖ్యం. గత బడ్జెట్‌లో కూడా కేరళ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవడానికి మద్దతు ప్రకటించింది.

రాష్ట్రం నికరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దృఢమైన పర్యావరణ హితమైన విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ కీలకం. బడ్జెట్‌లో సముచితమైన కేటాయింపులతో అనువర్తిత సమాచారం అనుసంధానం చేయవలసి వుంటుంది. ఫైనాన్స్ కమిషన్‌తోనూ న్యాయమైన సంప్రదింపులు జరపాల్సి వుంటుంది, దేనికి ఎంత ప్రాధాన్యతనివ్వాలనే అంశంతో సహా జరపాల్సిన ఈ సంప్రదింపుల ద్వారానే రాష్ట్రానికి ద్రవ్య బదలాయింపులు క్రమానుగతంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. పదహారవ ఫైనాన్స్ కమిషన్‌తో పునః సంప్రదింపులు ప్రారంభించవవలసి వుంటుంది. జనాభా పరివర్తన, రాష్ట్రంలోకి వెలుపలికి కొనసాగే వలసల తీరు వాతావరణ మార్పుల సంక్షోభం వంటి వాటి నిర్దిష్టమైన ప్రత్యేక సమస్యలను గమనంలో వుంచుకుని ఈ చర్చలు సాగాలి.

జెండర్ సమానత

బడ్జెట్‌లో జెండర్ వ్యత్యాసాలు తగ్గించడం కోసం జెండర్ సమానత్వ కేటాయింపుల ఆధారంగా ద్రవ్య బదలాయింపులు చేయడం చాలా ముఖ్యం. శ్రమశక్తిలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి ఆ విధంగానే అవకాశం కలుగుతుంది. జెండర్ స్పృహతో పెట్టుబడి సమీకరణ జరగాలంటే బడ్జెట్‌లో న్యాయం జరగాలి. ఎన్నికల ముందు బడ్జెట్ విశ్వసనీయత కీలక పాత్ర వహిస్తుంది.

ఖర్చులు తగ్గించడం ద్వారా పొదుపు చర్యలు అమలు చేయడం పెట్టుబడి సమీకరణను, మానవాభివృద్ధిని దెబ్బ తీస్తుంది. ద్రవ్య నిర్వహణలో సమర్థమైన ముద్ర వేయడమే ఎన్నికల సంవత్సరంలో సరైన మార్గమవుతుంది.

(లేఖా చక్రవర్తి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (ఎన్ఐపిఎఫ్‌పి)లో ప్రొఫెసర్. బాలమురళి బి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీలో పూర్వ పరిశోధకుడు)

/'హిందూ' సౌజన్యంతో/

కవిత్వం

నీ ఓటే...నీ ఆయుధం

ప్రతిరోజూ
జీవన్మరణ పోరాటం
ఉండనే ఉంటుంది
సమయం ఆసన్నమైనపుడే
మన విజ్ఞతను
పోరాట పటిమను
ప్రదర్శించాల్సి వస్తుంది
గతానుభవాల వేదనలు
గడిచిన గత తాలుకా రోదనలు
పునరావృతం కాకుండా
వివేకంతో
వ్యవహరించాల్సిన తరుణమిది
తాయిలాలకు తలొంచితే
భవిష్యత్ తారుమారౌతుంది
ముడుపులకు మొగ్గు చూపితే
భవితవ్యం అగమ్యవుతుంది
కానుకలకు ముచ్చట పడితే
ముందుకాలం రాబందువవుతుంది
ఐదు వేలకు ఆశపడితే
ఐదేళ్ళ వరకు
ఐదు వేళ్ళు నోటిలోపోక
బతుకు భారమవుతుంది
ప్రశ్నించే గొంతుకను
నిలబడే నిజాయితీని
ఎదుర్కొనే నిబ్బరాన్ని
పోరాడే స్థయిర్యాన్ని
నీ ఓటుతో ఎన్నుకో
మరలా తప్పు చేశామన్న
ఆత్మక్షోభ నుండి తప్పుకో
వివేకంగల ఓటరునని ఒప్పుకో.

- కయ్యూరు బాలసుబ్రమణ్యం
సెల్ : 7780277240

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

మదర్సాల చట్టాన్ని ఎలా కొట్టివేస్తారు ?

- యుపి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే
- జులై 2వ వారంలో తిరిగి విచారణ

న్యూఢిల్లీ : మదర్సాల నిర్వహణకు సంబంధించిన 20 ఏళ్ళ నాటి ఉత్తరప్రదేశ్ చట్టాన్ని కొట్టివేస్తూ, అందులోని విద్యార్థులను రెగ్యులర్ పాఠశాలలకు బదిలీ చేయాలని ఆదేశిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 22న అలహాబాద్ హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును అమల్జేసితీరుతామని యుపిలోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వ బిజెపి ప్రభుత్వం పేర్కొంది. దశాబ్దాలుగా నిర్వహిస్తున్న మదర్సాలను ఎత్తివేస్తే వేలాది మంది ఉపాధ్యాయులు వీధులపాలవుతారని, లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై సుప్రీంకోర్టుకు చేరడంతో హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధిస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2004 నాటి ఉత్తరప్రదేశ్ మదర్సా విద్యా బోర్డు చట్టాన్ని పునరుద్ధరించేందుకు తాము పోరాడతామని యుపి ప్రభుత్వం చెప్పింది. అయితే, ఈ చట్టం లౌకికవాద సూత్రాలకు ముప్పుగా మారిందని, రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీపడింది. 'మతం, మత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వానికి విస్తృతంగా చిక్కులు తెచ్చిపెట్టే చట్టానికి మీరు ఎలా మద్దతిస్తున్నారు? ఇదే అసలైన మౌలిక ప్రశ్న." అంటూ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టులో ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ మాట్లాడుతూ, మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజిక శాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టమని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ లాజిక్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిప్పికొట్టింది.

మదర్సాలను క్రమబద్ధీకరించే చట్టాన్ని కొట్టివేయడం వల్ల లెక్కలు, సైన్స్, సామాజిక శాస్త్రం, లాంగ్వేజెస్, చరిత్ర వంటి సబెక్టులను మదర్సా విద్యార్థులకు బోధిస్తారని ఎలా హామీ కల్పిస్తారంటూ కోర్టు ప్రశ్నించింది. 'మదర్సాల బోర్డు చట్టాన్ని కొట్టివేయడంలో పరిష్కారం లేదు. మదర్సాల్లో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర విద్యాసంస్థల్లో అందచేసే నాణ్యత కలిగిన విద్యను పొందేలా చూసేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలి." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. మదర్సాల్లో చదివే వారితో సహా మొత్తంగా విద్యార్థులందరి పట్ల 'చట్టబద్ధమైన ప్రభుత్వ ప్రయోజనం' రాష్ట్ర ప్రభుత్వానికి వున్నట్లైతే, జీవితంలో వారు మంచి స్థానాల్లో నెలకొనేలా నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని స్పష్టం చేసింది. ఈ విషయంలో

యుపి ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ, జులై రెండో వారంలో దీనిపై సవివరమైన వాదనలు వింటామని చెప్పింది. మదర్సాల్లోనే చదవాలా లేదా ప్రధాన స్రవంతిలోని పాఠశాలలకు వెళ్ళాలా అనేది విద్యార్థులు, తల్లిదండ్రుల ఇష్టానికే వదిలివేయాలని కోర్టు పేర్కొంది. అంతేకానీ రెగ్యులర్ పాఠశాలలకు విద్యార్థులను బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశించరాదని స్పష్టం చేసింది. మదర్సాలను మొత్తంగా మూసివేయడం లేదంటూ కేవలం విద్యార్థులను మాత్రమే వేరే చోటకు పంపిస్తున్నామంటూ సమర్ధించుకోవడానికి నటరాజ్ ప్రయత్నించారు. పూర్తిగా ప్రభుత్వ నిధులతో నడుస్తూ మతపరమైన విద్యను గరపడమనేది రాజ్యాంగంలోని 28(1) అధికరణ కింద నిషేధించబడిందని గుర్తు చేశారు. మదర్సా టీచర్స్ అసోసియేషన్ తరపున సీనియర్ న్యాయవాదులు ఎఎం సింఘ్వి, సల్మాన్ ఖుర్షీద్, మనేకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఈ తీర్పు వల్ల యుపిలోని 16 వేల మదర్సాల్లో చదువుకుంటున్న దాదాపు 17 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం దెబ్బతిందన్నారు. వారు హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు. బోర్డుకు గల నియంత్రణాధికారాలతో మదర్సా విద్యా భావనను హైకోర్టు మరింతగా మిళితం చేసినట్లు కనిపిస్తోంది. కానీ ఈ భావన తప్పు అని రుజువు అయిందని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు.

ఫలితాలొచ్చాకే 'ప్రధాని'పై నిర్ణయం : రాహుల్ గాంధీ



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మీడియా ప్రచారం చేస్తున్నట్లు కాకుండా చాలా పోటాపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో తమ గెలుపు (ఇండియా ఫోరమే) ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' ఫోరం ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న శక్తులకు, వాటిని పరిరక్షించే శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని అన్నారు. బిజెపి మేనిఫెస్టోలో ఒక శాతంగా ఉన్న అదానీ వంటివారు కోరుకున్నవి ఉంటాయని, తమ మేనిఫెస్టోలో మాత్రం మిగతా 99 శాతం ప్రజలు కోరుకునేవి ఉన్నాయని అన్నారు. నాలుగు పెద్ద కార్పొరేట్ సంస్థల కోసం దేశం కాదని, వ్యాపారస్తుల మధ్య పారదర్శక పోటీ ఉండేలా తాము చూస్తామని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలంటే.. కాంక్రీట్ గ్యారంటీలని ఆయన అన్నారు. గత యుపిఎ హయాంలో పదేళ్లలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, జాతీయ ఉపాధి హామీ, ఆహార భద్రత, విద్యా హక్కు, సమాచార హక్కు చట్టాలు అందుకు కొన్నిమచ్చుతునకలని ఆయన పేర్కొన్నారు. మోడీ పదేళ్ల పాలనలో పేదల కోసం ఒక్క పని కూడా చేయలేకపోయారని విమర్శించారు. చందా తీసుకురా? కాంట్రాక్టు తీసుకో! అన్నదే బిజెపి విధానమని కాంగ్రెస అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. ఆ పార్టీ వాషింగ్ మెషీన్‌లా మారిందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో చేరగానే ఎన్ని కేసులున్నా సరే క్లీన్ అయిపోతాయని అన్నారు. ఇటు దర్యాప్తు సంస్థలతో బెదిరించి, అటు దొంగలను పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు.

మోడీ పాలనలో అన్ని అన్ని రంగాలు ధ్వంసం : చిదంబరం

గత పదేళ్ల మోడీ పాలనలో అన్ని రంగాలు ధ్వంసమయ్యాయని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ చిదంబరం విమర్శించారు. బిజెపి గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి న్యాయమూ జరగలేదన్నారు. గడచిన ఐదేళ్లలో ప్రజాస్వామ్యం బలహీనపడిందని అన్నారు. 'గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా తమ పార్టీ మేనిఫెస్టోను సిద్ధం చేశామన్నారు. యుపిఎ పాలనలో దేశం 8.5 శాతం వృద్ధి సాధించగా, మోడీ పాలనలో ఇది 5.9 శాతానికి పడిపోయిందని అన్నారు.

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

DEMAND NOTICE U/s 13(2)

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **04.04.2024**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **04.04.2024**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది

క్ర సం.	ఖాతా చిరునామా మరియు రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) పేరు మరియు	అమలు చేయబడిన సెక్యూరిటీ వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1	వి వి సుబ్రమణేశ్వరరావు, వి. పద్మావతి, వి రోహిత్ సాయిబాబు	ప్లాట్ నం.11, ఆర్ఎస్.నం.346, భవనం నం.8-55, దీక్ష కాలేజి దీక్ష కాలేజి రోడ్డు వద్ద, జుజ్జు రోడ్డు కంచికచర్ల గ్రామం మరియు పంచాయతీ కంచికచర్ల కంచికచర్ల ఆంధ్రప్రదేశ్-521180.	Rs.1,659,051

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు** 5196 (పాత), కొత్త మున్సిపల్ నం.17-2-180 కొలత 300 చ.గ.లు. చావని నది అలిబాగ్ హైదరాబాద్, తెలంగాణ 500023 వద్ద చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోథికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 06.04.2024

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ఇసి నోటీసుల లీక్‌పై మంత్రి అతిషీ ఆగ్రహం

- ఇ-మెయిల్ రాకముందే షేర్ చేసిన బిజెపి
- ఇదేమైనా బిజెపి అనుబంధ సంస్థనా అంటూ

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు మీడియాలో వైరల్ అవ్వడంపై ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషి ఘాటుగా స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇసి తనకు ఇ మెయిల్ ద్వారా నోటీసులు పంపడానికి గంట ముందే ఈ నోటీసులను బిజెపి మీడియాలో లీక్ చేసిందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగ సంస్థనా లేకపోతే బిజెపి అనుబంధ సంస్థనా అని నిలదీస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అభ్యంతరకర హోర్డింగులు, పోస్టర్లపై తమ పార్టీ ఇసికి అనేక సార్లు లేఖలు రాసిందని, కానీ బిజెపిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన, కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేసిన జాతీయ దర్యాప్తు సంస్థలకు ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ప్రశ్నించారు. ఈ నోటీసులకు తాను సమాధానిస్తానని అన్నారు. దేశంలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిపించేందుకు ఇసి తటస్థంగా, పక్షపాతరహితంగా ఉండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీలో చేరకుంటే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు తప్పవని, అరెస్టులు కూడా ఉంటాయని బిజెపి నేతలు తమను బెదిరించారని మంగళవారం అతిషి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఇసి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

గోధుమల సేకరణ పెంపు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల్లో వరి సేకరణను తగ్గించి, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లలో గోధుమల సేకరణను భారీగా పెంచింది. భారత్ బ్రాండ్ పేరుతో ఆటా (గోధుమ పిండి) అమ్మకాలను పెంచాలని కేంద్రం భారీ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో వరి సేకరణపై శీతకన్ను వేసింది. తెలుగు రాష్ట్రాల నుండి వరి సేకరణలో భారీగా కోత విధించిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో 36 శాతం, తెలంగాణలో 28 శాతం బియ్యం కొనుగోళ్లు పడిపోయాయని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) ప్రకటించింది. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభమైన (అక్టోబర్ 1 నుండి ఈ ఏడాది మార్చి 31నాటికి) కేవలం 45.44 టన్నుల బియ్యం మాత్రమే సేకరించినట్లు ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. గతేడాది 49.01 మిలియన్ టన్నులు సేకరిస్తే ఈ ఏడాది 45.44 మిలియన్ టన్నులు మాత్రమే సేకరించింది. అయితే ప్రభుత్వ లక్ష్యం 52.5 మెట్రిక్ టన్నులుగా ఉంది.

గోధుమల సేకరణ

మరోవైపు 2024-25 ఏడాదికి సంబంధించి రబీ మార్కెటింగ్ సీజన్‌లో (ఆర్ఎంఎస్) ఈ మూడు రాష్ట్రాల నుండి గోధుమల సేకరణను భారీగా పెంచింది. గోధుమల సేకరణ గతేడాది 6.5 లక్షల మెట్రిక్ టన్నులు (ఎల్ఎంటి) ఉండగా, ఈ ఏడాది 50 (ఎల్ఎంటి)కి పెంచినట్లు ఆహార మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. దీంతో ఈ ఏడాది ఆర్ఎంఎస్‌లో 310 (ఎల్ఎంటి)ల గోధుమలను సేకరించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఇది తోడ్పడుతుందని, పలు ఆహార భద్రత పథకాల కేటాయింపులను పునరుద్ధరించ నున్నట్లు ఆ అధికారి తెలిపారు.

భారత్ బ్రాండ్ పేరుతో అమ్మకాలు

భారత్ బ్రాండ్ అనే ప్రైవేట్ లేబుల్‌తో 75,000 టన్నుల ఆటా (గోధుమ పిండి), బియ్యాన్ని ఈ వారంలో కేంద్ర ప్రభుత్వం విక్రయించాలని భావిస్తోంది. రెండు వారాల్లో ఈ విక్రయాలను భారీగా పెంచాలని కేంద్రం యోచిస్తోంది. ఇప్పటివరకు భారత్ బ్రాండ్ లేబుల్ కింద 7.06 ఎల్ఎంటిల గోధుమలు, 3.1 ఎల్ఎంటి బియ్యాన్ని విక్రయించింది. బీహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లు అధికంగా గోధుమలను ఉత్పత్తి చేస్తుంటాయి. అయితే కేంద్రం అంచనా కన్నా గోధుమల సేకరణ తక్కువగా ఉన్నట్లు ఆ అధికారి తెలిపారు. గోధుమల సేకరణలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటూ ఆయా రాష్ట్రాల ఆహార సెక్రటరీలపై ఒత్తిడి తీసుకువస్తోంది. ఇప్పటికే వారితో పలు రౌండ్ల చర్చలు జరిగినట్లు వెల్లడించారు. అదే సమయంలో రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించినట్లు ఆ అధికారి తెలిపారు. గోధుమల సేకరణ కోసం ఈ రాష్ట్రాల్లో 59

జిల్లాలను గుర్తించినట్లు సమాచారం.

గోధుమ సేకరణ కేంద్రాల సంఖ్య పెంపు

అలాగే గోధుమల సేకరణ కేంద్రాలను కూడా భారీగా పెంచింది. ఈ సీజన్‌లో గతేడాది వీటి సంఖ్య 10,366 ఉండగా, ఈ ఏడాది వాటి సంఖ్య 12,253కి పెంచింది. నమోదు చేసుకున్న రైతుల సంఖ్య 2.22 లక్షల నుండి 3.58 లక్షలకు అంటే 61 శాతం పెరిగింది. నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నాఫెడ్), నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సిసిఎఫ్)లను కూడా రంగంలోకి దింపింది. రైతుల నుండి ధాన్యం సేకరణ కోసం ఈ రెండు సంస్థలకు టార్గెట్ విధించినట్లు జాతీయ మీడియా గత నెల 28న ప్రకటించిన సంగతి తెలిసిందే.

భారత్ నుండి ఉత్పత్తి అయ్యే గోధుమలతో ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తామని వాగ్దానం చేసింది. అయితే 2022లో, ఆ తర్వాత అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా గోధుమల దిగుబడి తగ్గడంతో కేంద్రం అకస్మాత్తుగా ఎగుమతులను నిలిపివేసింది. పంటల దిగుబడి క్షీణించడం కూడా ప్రభుత్వ సేకరణపై తీవ్ర ప్రభావం చూపింది. 2022లో 188 ఎల్ఎంటిగా ఉండగా, 2023 నాటికి 262ఎల్ఎంటికి చేరింది. ఫలితంగా ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న బఫర్‌స్టాక్ ఏడేళ్ల కనిష్టానికి పడిపోయింది.

పెరిగిన ఆహార ద్రవ్యోల్బణం

ఆహార ద్రవ్యోల్బణం జనవరిలో 8.30 శాతానికి పెరగగా, ఫిబ్రవరిలో 8.66 శాతానికి పెరిగింది. ధాన్యాల ధరలు ఫిబ్రవరి 7.38 శాతంతో పోలిస్తే ఏడాదికి - ఏడాదికి పెరుగుతూనే ఉన్నాయి. కూరగాయాల ధరలు జనవరి 27.03 శాతంతో పోలిస్తే 30.25 శాతానికి పెరిగాయి. పప్పుధాన్యాల ధరలు ఈ ఏడాది ఫిబ్రవరిలో సుమారు 19 శాతం పెరిగాయి. ఆహార ధరల పెరుగుదలతో దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఈ ఏడాది 6.1 శాతం కనిష్టానికి చేరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఎపికి ప్రత్యేక హోదా

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ 46 పేజీల తన మ్యానిఫెస్టోలో ప్రకటించింది. అయితే, పౌరసత్వ సవరణ చట్టం, యూనిఫాం సివిల్ కోడ్ వంటి వాటిపై కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేయలేకపోయింది. ఈ మ్యానిఫెస్టోకు పాంచ్ న్యాయ్ పత్రం అని పేరు పెట్టింది, ఇందులో అయిదు న్యాయాలు, 25 హామీలు పొందుపరచింది. పాంచ్ న్యాయ్‌లో యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి (సామాజిక) న్యాయ్ ఉన్నాయి. ముస్లిం వ్యతిరేక ఓట్లను లక్ష్యంగా చేసుకుని బిజెపి హిందుత్వ ఎజెండాను ఆశయించగా, బిజెపిని సవాల్ చేసి అధికారంలోకి రావాలని కోరుకుంటున్న కాంగ్రెస్ పాంచ్ న్యాయ్‌ను ముందుకు తెచ్చింది. ఈ మ్యానిఫెస్టోను ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ పి చిదంబరం, కేసీ వేణుగోపాల్ తదితరులు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఈ మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసింది. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద రోజువారీ కనీస వేతనం రూ.400కి పెంచుతామని చెప్పింది.. ఆరోగ్య సంరక్షణ కోసం రాజస్థాన్ మోడల్ నగదు రహిత బీమా. పరిమితి రూ.25 లక్షలకు పెంచుతామని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రకటించే ఎంఎస్‌పికి చట్టబద్ధమైన హామీ ఇస్తామని, మైనారిటీలు, పౌరులందరిలాగే దుస్తులు, ఆహారం, భాష, ఎంచుకునే స్వేచ్ఛ కలిగివుంటారని, పర్సనల్ లాలో సంస్కరణలకు మద్దతు ఉంటుందని హామీ ఇచ్చింది. జాతీయ స్థాయిలో కుల గణన నిర్వహిస్తామని, పబ్లిక్ స్కూళ్లలో ఒకటో తరగతి నుండి 12 వ తరగతి వరకు ఉచిత విద్యనందిస్తామని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఒబిసిలకు అదనపు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పింది. స్వలింగ సంపర్కుల జంటలు కలిసి జీవించడానికి అనుమతించే చట్టాన్ని సంప్రదింపుల తర్వాత తీసుకొస్తామని, సీనియర్ సిటిజన్లు, వితంతువులు వంటి అనేక వర్గాలకు పెన్షన్ మొత్తంలో కేంద్ర వాటా పెంచేలా చూస్తామని మానిఫెస్టో హామీ ఇచ్చింది. మహిళా క్రీడాకారుల పట్ల వివక్ష, లైంగిక వేధింపులు, వంటి వాటికి తావులేకుండా చూస్తామని, 21 ఏళ్లలోపు వర్ధమాన క్రీడాకారులకు నెలవారీ రూ.10,000 స్కాలర్‌షిప్ ఇస్తామని, పేద కుటుంబాలకు ఏటా రూ.లక్ష అందించేలా మహాలక్ష్మి పథకాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చింది. పారదర్శకత కోసం ఇవిఎం, ఎన్నికల నియమావళిలో సవరణలు తీసుకొస్తామని చెప్పింది. ఆహారం, దుస్తులు, ప్రేమ, వివాహం, ప్రయాణం, దేశంలో ఎక్కడైనా నివసించడం వంటి వ్యక్తిగత ఎంపికలకు ఆటంకం ఉండదని హామీ ఇచ్చింది.. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే అన్ని చట్టాలు రద్దు చేయబడతాయి. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌కు సవరణలు కూడా వాగ్దానాలలో ఉన్నాయి. తప్పుడు వార్తల నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank | శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేర్లు (లోన్ ఎకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసు లో మొత్తం	ఎన్‌పిఏ తేది
1	వద్దం గుంట చిన్న శ్రీనివాసరావు/వద్దం గుంట చిన్న అంజలి/డో.నం.26 20 08, 11వ లైన్ శాంతి నగర్ ఎటి అగ్రహారం ఎదురు, 5వ లైన్, వాటార్ ట్యాంక్ వద్ద గుంటూరు-522004/ LBGTR00003216530	షెడ్యూల్ ఎ : నల్లపాడు గుంటూరు జిల్లా, తురకపాలెం రోడ్డు, భాగ్యనగర్, 5వ లైన్, డివిజన్ నం.282/ఎ, ప్లాట్ నం.1,2,3,4,5,6 స్థలం .1520.3/4చ.గ.లు. తూర్పు : మెట్టు కృష్ణారెడ్డి ద్వారా ఇతరులకు అమ్మబడిన ప్లాట్, దక్షిణం: చేబ్రోలు హనుమయ్య స్థలం, పడమర : స్థంబాలగురువు నుండి తురకపాలెం 33' రోడ్డు, ఉత్తరం : నందిగామ నారాయణ ద్వారా అమ్మబడిన ప్లాట్. షెడ్యూల్ బి : మొత్తం ఆ ఫ్లాట్ అవిభక్త వాటా కొలత 550 చ.అ.లు. తో 25.34 చ.గ.లు. శ్రీనివాసం అపార్టుమెంట్‌లో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ బ్లాక్ నం.2లోని రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.302. తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కామన్ మెట్లకేస్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఈ ఫ్లాట్స్ 302 మరియు 303 మధ్య కామన్ గోడ.	12.02.2024 / 1659899.00	03.09. 2023
2	జగన్నాథం నాగలక్ష్మి దేవి/శివ సాయి జగన్నాథం/ఫ్లాట్ నం.102 యాగంటి అల్మాండ్ వ్యాలీ 7వ లైన్ శ్రీరామ్ నగర్, గుంటూరు-522034/ LBGTR00005568700 / LBHYD00006550615	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి), కూకట్‌పల్లి మండలం (గతంలో బాలానగర్), జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, కూకట్‌పల్లి గ్రామం, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-వి వద్ద ఉన్న మొత్తం ఆ ఇంటి నం.168 హెచ్ఐజి, జిహెచ్ఎంసి నం. 15-31-1/హెచ్ఐజి-వి-168 కొలత 317.77 చ.గ.లు. లేదా 265.66 చ.మీ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : ఉత్తరం : ఇంటి నం.167 హెచ్ఐజి, దక్షిణం : ఇంటి నం.169 హెచ్ఐజి, తూర్పు : 33'-0" వెడల్పు రోడ్డు, పడమర : ఇంటి నం.159 హెచ్ఐజి.	16.02.2024 / 2253101.00	04.12. 2023
3	దిల్షాద్ ఖాన్/ఫిర్దోస్ ఖానం/ ఒకటవ లైన్ గోలుకొండ నగర్ పొన్నూరు రోడ్డు ప్లాట్ నం.5, డో.నం.17 17 21 నయర పెట్రోల్ బంక్ డివిజన్ నం.988/బి7 వెనుక వైపు పొన్నూరు రోడ్డు గోలుసు కొండ్ల రావు నగర్ పాత గుంటూరు-522001/ / LBGTR00006367992	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్‌చేయబడిన ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిళ్లతో 194. 1/2 చ.గ.లు. మరియు బిల్డప్ ఏరియా 572 చ.అ.లు., ప్లాట్ నం.5, డో.నం.17 17 21, ఒకటవ లైన్, గోలుకొండ నగర్, పొన్నూరు రోడ్డు ఎన్, గొలుసు కొండ్ల రావు నగర్ పాత గుంటూరు, గుంటూరు, ఉత్తరం : ఇతరులకు చెందిన ప్లాట్ నం.4, దక్షిణం : సల్మా బేగంకు చెందిన ప్లాట్ నం.5, తూర్పు : 20 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ఇతరులకు చెందిన ప్లాట్ నం.6.	19.01.2024 / 3133400.00	03.11. 2023
4	రఘు శంకర్ భోగాడి/ఉదయ భాస్కరరావు చింత/ కేరాఫ్. టిహెచ్ ఉదయ్ భాస్కరరావు ప్లాట్ నం.23, 3వ క్రాస్ రోడ్డు మారుతి కో ఆపరేటివ్ కాలనీ, విజయవాడ-520008/ LBVJW00001752551	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, నిడమానూరు యొక్క ఆర్.ఎస్.నం.116/7, 116/2 లోని ప్లాట్ నం.17లో కవర్‌చేయబడిన ఆర్.సి.సి. భవనం. ఉత్తరం : మండూరి నారాయణమ్మ ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి, దక్షిణం : రంగ వీరరాఘవయ్య ఆస్తి, తూర్పు : శ్రీ అంకు సత్యం మరియు ఇతరులు (ఢిల్లీ పబ్లిక్ స్కూల్), పడమర : రోడ్డు.	17.02.2024 / 1638253.00	09.12. 2023
5	జయ రమ్యకృష్ణ పరంకుశం/ ఆది శేష పరంకుశం/ ఎఫ్ నం.301 సాయి రెసిడెన్సీ నాగార్జున స్కూల్ ఎదురు పెద్దవడ్లపూడి గుంటూరు-522302/ LBVJW00003894341 / LBVJW00005874408	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గుంటూరు-522503, ఆర్.ఎస్.నం.185 ఎ 186 187, మంగళగిరి మండలం కృష్ణ, ఆత్మకూరు గ్రామం, అషుతోష్ రెసిడెన్సీ, ఎల్.పి.నం.3 2013 3వ అంతస్తు ఫ్లాట్ నం.404, ఫ్లాట్ నం.1 కవర్‌చేయబడిన ఆస్తి మొత్తం భాగం మరియు పార్శిళ్లు తో 1600 చ.అ.లు. ఉత్తరం : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై.	22.02.2024 / 3667661.00	04.12. 2023
6	మేరీ సుచరిత తెనాలి/పుల్లారావు లంక/4వ క్రాస్ మెయిన్ రోడ్డు డో.నం.20 6 118 రామలింగేశ్వర్‌పేట, శ్రీ విజయ లక్ష్మి నిలయం జిఎన్ఆర్ వాటర్ ప్లాంట్ వద్ద విజయవాడ-520003/ LBVJW00004276497	కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఏరియా, విజయవాడ మండలం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఇంద్ర నాయక్ నగర్ వద్ద ప్లాట్ నం.14, ఆర్.ఎస్.నం.58/1 లో ఉన్న "వెంకట సాయి నిలయం" యొక్క 3వ అంతస్తులో ఫ్లాట్ నం.402. తూర్పు : ప్లాట్ నం.13 ఆస్తి, దక్షిణం : 33" అ.లు. రోడ్డు, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : ఇతరుల ఆస్తి. తో ప్లింత్ ఏరియా తో పాటు కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా 1044 చ.అ.లు. తో పాటు అవిభక్త వాటా 40 చ.గ.లు. బయట 325 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : ఓపెన్ టు సై, దక్షిణం : ఓపెన్ టు సై, పడమర : ఓపెన్ టు సై, ఉత్తరం : కామన్ కారిడార్, మెట్లకేస్	13.02.2024 / 3123559.00	04.12. 2023
7	తక్కెళ్ల రాజేశ్వరి/తక్కెళ్ల రాంబాబు/తక్కెళ్ల చైతన్య కృష్ణ/59ఎ-21/3-2/1ఇ జిఎఫ్-4 వీర అపార్టుమెంట్ విజయనగర్ కాలనీ, డాన్ బాస్కో స్కూల్ రోడ్డు విజయవాడ-520010/ LBVJW00004948864	షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ, పటమట, డాన్ బాస్కో స్కూల్ వద్ద ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ కలిగి ఉన్న అవిభక్త ఉమ్మడి 42.75 చ.గ.లు. సైట్ బయట 1539.29 చ.గ.లు. తో పాటు ఆర్.ఎస్.నం.146/4 లో బేరింగ్ ఫ్లాట్ డో.నం.59ఎ-21/3-2/13ఎ. హద్దులు : తూర్పు : నల్లూరు సుబ్బారావు, పబ్బిశెట్టి వీర రాఘవ స్వామి ఆస్తి, దక్షిణం : వెల్లంకి చంద్రశేఖర్, వీర అపార్టుమెంట్ ఆస్తి, పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం : డాన్ బాస్కో స్కూల్ ఆస్తి. షెడ్యూల్-బి : కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట, విష్ణేష్ టవర్స్, ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.205 హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై మరియు మెట్లకేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై. పై సరిహద్దుల ఫ్లాట్ ప్లింత్ ఏరియా 993.08 చ.అ.లు. తో కామన్ ఏరియా, టూ వీలర్ పార్కింగ్ ఏరియా 20 చ.అ.లు. లిఫ్ట్, మెట్లకేస్, సైట్ యొక్క ఉమ్మడి కామన్ ఏరియా మరియు విద్యుత్ ఫిట్టింగులు మొదలైనవి., మరియు అన్నీ ఇతర సౌలభ్య హక్కులు.	18.01.2024 / 2340052.00	06.07. 2023
8	కేశవులు పి/ ఎఫ్ నం.101 శ్రవణ కళ్యాణ్ స్మార్ట్, హెచ్ సిండికేట్ బ్యాంక్ కాలనీ విజయవాడ-520008/ LBVJW00005769046 / LBVJW00005775770	ఆస్తి షెడ్యూల్ : కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా, తడపనేని రెసిడెన్సీలో ఉన్న రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.301, బేరింగ్ ఆర్.ఎస్.నం.4, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ అందులోని రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1125 చ.అ.లు. తో 175 చ.అ.లు. కామన్ ఏరియా, 100 చ.అ.లు. పార్కింగ్ ఏరియాతో కలిపి సైట్ అవిభక్త ఉమ్మడి హక్కు 40 చ.గ.లు. లేదా 33.44 చ.మీ.లు. బయట మొత్తం విస్తీర్ణం 293.33 చ.గ.లు. లేదా 245.262 చ.మీ.లు. ఉన్న హద్దులు : సైట్ కొరకు : తూర్పు : 33 అ.లు. వెడల్పు పంచాయతీ రోడ్డు 40 అ.లు., దక్షిణం : ఇమ్మిడి వెంకటేశ్వర్లు ఆస్తి 66 అ.లు., పడమర : నీలపు రామయ్య ఆస్తి 40 అ.లు., ఉత్తరం : ఇతరుల ఆస్తి 66 అ.లు. ఫ్లాట్ కొరకు : తూర్పు : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.	31.01.2024 / 3079987.00	23.10. 2023
9	గుడిపూడి భద్రయ్య/ గుడిపూడి లక్ష్మీ నాగజ్యోతి/ డో.నం.126 3 258 అన్నపూర్ణ నగర్ దట్టు ఫర్నీచర్ 3/2 లేన్ గుంటూరు-522034/ LBVJW00005867107 / LBVJW00005882106	ఆస్తి షెడ్యూల్ : గుంటూరు డివిజన్ గుంటూరు సబ్ డివిజన్ ప్రస్తుత కొరిటేపాడు సబ్ డివిజన్ యొక్క గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న మరియు ప్రస్తుత గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని గుంటూరు సిటీ, గోరంట్ల, అన్నపూర్ణ నగర్, గోరంట్ల గ్రామంలోని 3వ లైన్ డో.నం.63/1, ఎసి. 9-35 సెంట్లు. మూల్యాంకనం నం.1021136294, ఒకటవ అంతస్తు, ఫ్లాట్ నం.167 డో.నం.11-614 కొలత 266 చ.గ.లు., ఈ రోజు మీకు విక్రయించాను మరియు మీ యజమాని స్వాధీనం చేసుకున్న భూమి పై నాకు హక్కు ఉంది. డాబా ఇంటి ప్లాట్ (వార్డు నం.57) సరిహద్దులు : ఉత్తరం : 30 అ.లు. వెడల్పు రోడ్డు ఉన్న సరిహద్దు 40 అ.లు., తూర్పు : నం.151 ప్లాట్ ప్రదేశం సరిహద్దు 60 అ.లు. దక్షిణం : నం.176 ప్లాట్ ప్రదేశం సరిహద్దు 60 అ.లు., పడమర : నం.168 ప్లాట్ ప్రదేశం సరిహద్దు 40 అ.లు. మొత్తం ప్లాట్ 266 చ.గ.లు. లేదా 222-64 చ.మీ.లు. పై హద్దులు పెట్టబడిన సరిహద్దుల మధ్య గ్రౌండ్, ఒకటవ అంతస్తుతో కలిపి ఆర్‌సిసి ఇల్లు, మొత్తం ఆ ఇంటికి సంబంధించిన టింబర్, రూఫ్, తలుపులు, తలుపు కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్, ఎస్‌సి నం.1122400058258, 1122400145274, 1122400148095 హక్కులు, డిపాజిట్, మున్సిపల్ నీటి పంపు కనెక్షన్ హక్కు, డిపాజిట్, లెట్రిన్, బాత్రూము మొదలైనవి., మీ యాజమాన్యానికి అప్పగించబడతాయి.	29.01.2024 / 6570445	03.11. 2023
10	పిల్లి విజయకుమార్/పిల్లి దేవ ప్రకాష్/పిల్లి ధనరాజు/పిల్లి శాంతకుమారి/డో.నం. 15-22-27 ఈతనగర్ ఆర్మీ చర్చి వద్ద తెనాలి గుంటూరు-522201/ LBTEN00005398499	గుంటూరు జిల్లా, తెనాలి గ్రామంలో తెనాలి ఉపజిల్లా, తెనాలి మున్సిపల్ ఏరియా వార్డు నం.1 టి.ఎస్.నం.652/3లో బ్లాక్ నం.7 అనుబంధం ప్రకారం సర్వే నం.787/9 విస్తీర్ణం ఎసి. 0.12 సెంట్లు., ఈ సరిహద్దుల పరిధిలో ఎసి. 0.06 సెంట్లు. లేదా 242.81 చ.మీ.లు. బహుమతిగా ఇవ్వబడిన దక్షిణ స్థలం మాత్రమే. హద్దులు : తూర్పు : కరుమంచి ప్రసాదరావు సైట్, దక్షిణం : సాల్వేషన్ ఆర్మీ మిషన్ బిల్డింగ్, పడమర : మున్సిపల్ బజార్, ఉత్తరం : దాత మిగిలిన సైట్.	19.02.2024 / 2802692.00	03.10. 2023
11	షేక్ షోయేబ్ అలి/షేక్ తైయాబ్ అలి/ షేక్ అస్మా అలి/షేక్ మౌలాలి/డో.నం.3 1 175 రాజేంద్ర నగర్, 1వ లైన్, గుంటూరు, గుంటూరు-522006/ LBGTR00003156524	గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు సిటీలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రాజేంద్రనగర్, నల్లపాడు గ్రామం యొక్క 1వ లైన్ డో.నం.48/బి, మున్సిపల్ మూల్యాంకనం నం.13644 లో సైట్ ఆర్.సి.సి.దాబా ఇంటి డో.నం.3-1-175 విస్తీర్ణం 476 చ.గ.లు. రోడ్డు పొడగింపు కొరకు విడిచిన తర్వాత 372-6 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : వి.శివరామ మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : టి.అప్పిరెడ్డికి చెందిన ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : కె.మహబూబ్‌కి చెందిన ఆస్తి. ఈ సరిహద్దుల సైట్ విస్తీర్ణం 372-6 చ.గ.లు. లేదా 311-44 చ.మీ.లు. ఆర్.సి.సి. దాబా ఇంటితో పాటు అన్నీ సౌకర్యాలు మొదలైనవి.	06.02.2024 / 5981378.00	04.12. 2023
12	మధిర సాంబ శివారెడ్డి/మధిర పద్మా/ 10 94 జవాహర్ నగర్ కాలనీ, మార్కాపురం మార్కాపురం ఒంగోలు-523316/ LBGTR00005718193/ LBGTR00006299861	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్ చేయబడిన ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ తో 322 చ.గ.లు. మరియు బిల్డప్ ఏరియా 1450 చ.అ.లు. ఫ్లాట్ నం.83, ఎస్.నం.191బి2 మరియు 191బి1, దేవరాజుగట్టు గ్రామం, పెద్దరవీడు మండలం, మార్కాపురం రెవెన్యూ, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523315, ఉత్తరం : షేక్ ఖాసింపీర మరియు ఇతరుల స్థలం, దక్షిణం : ఆర్ వి నాయక్ ప్లాట్ నం.84 సైట్, తూర్పు : 20 అ.లు. వెడల్పు రోడ్డు, పడమర : పోతంతల్లి వెంకట రెడ్డి మరియు ఇతరుల స్థలం.	19.01.2024 / 4085739.00	13.11. 2023
13	చిత్తారు నాగ సుబ్రమణ్యం/కాపులూరి మంజుల/ 1 చిమిడితాపడు గుడ్లూరు మండలం ఒంగోలు స్వర్ణాజిపురం ఒంగోలు ప్రకాశం ఆంధ్రప్రదేశ్ ఒంగోలు-523281/ LBGTR00006618028 / TBGTR00006615807	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం ఎ.పి., ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, చీమకుర్తి మున్సిపాలిటీ, దిన్నెపురం, వార్డు నం.2 వద్ద కవర్‌చేయబడిన మొత్తం ఆ ఇంటి నం.2-112, మూల్యాంకకనం నం.1149001323, ఎస్‌సి నం.10475,10476 సర్వే నం.153/4 ఆర్‌యు లో ఆర్‌సిసి యొక్క గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులో నిర్మించబడిన ప్లింత్ ఏరియా 648 చ.అ.లు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు 648 చ.అ.లు. ఒకటవ అంతస్తు, 10 రూముల ఏరియా 80.5 చ.గ.లు. లేదా 66.90 చ.మీ.లు. (కొలిచే ఏరియా 80.5 చ.గ.లు. ఉత్తరం : 12' అ.లు. వెడల్పు రోడ్డు ఉమ్మడి రోడ్డు, కొలత 21 అ.లు., దక్షిణం : నీలం శ్రీనివాసరావు గోడ కొలత 21 అ.లు., తూర్పు : గొల్ల మధుసూధనరావు ఇంటి కొలత 34.6 అ.లు., పడమర : మేలం వెంకటేశ్వర్లు మరియు ఇతరుల టీన్ షెడ్ కొలత 34.6 అ.లు.	29.01.2024 / 2095526.00	03.11. 2023

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 06 ఏప్రిల్, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

మీ కోసం

కుక్కర్‌లో వండేటప్పుడు విజిల్ నుండి నీళ్లు బయటికి రాకుండా ఉండాలంటే కుక్కర్ మూత అడుగుభాగంలో అంటే విజిల్ గొట్టం చివర రెండు చుక్కల నూనె వేయాలి.

జీవన సౌరభం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేడు.

ఆ నమ్మకం నిజం కాదు



రోజూ స్కూలుకి చాలా హుషారుగా వచ్చే రాము, ఓ రోజు చాలా దిగాలుగా వచ్చాడు. రాముని చూసిన మాస్టారు తనని దగ్గరకి పిలిచి, "ఏంట్రా రామూ, చాలా విచారంగా కనిపిస్తున్నావు. ఏమైంది?" అని అడిగారు.

"సార్! నా పైపెదవి కొద్దిగా చీలి ఉంటుంది కదా. దానిని చూసి అందరూ నవ్వుతున్నారు. నాకు బడికి కూడా రాబుద్ధి కావడం లేదు. నేను కడుపులో ఉన్నప్పుడు మా అమ్మ గ్రహణం చూసిందంట. అందుకే నా పెదవి ఇలా అయిందని మా నానమ్మ చెబుతుంది సర్" అని ఏడుస్తూ చెప్పాడు.

"రామూ... ఇలా చూడు. గ్రహణం చూడటానికి, నీ పెదవి అలా ఉండడానికి ఏం సంబంధమూ లేదు. గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల లేదా ఏదైనా జన్యుపరమైన కారణాల వల్ల ఇలా రావొచ్చని నేను పుస్తకాల్లో చదివాను. దీన్ని గ్రహణం మొర్రి అని పిలుస్తారే కానీ, గ్రహణానికి, దీనికి సంబంధం లేదు. ఇప్పుడు ఆపరేషన్ ద్వారా ఈ లోపాన్ని సరి చేయవచ్చు. నువ్వు అధైర్య పడవద్దు. మీ అమ్మా, నాన్నను రేపు బడికి తీసుకొని రా. నాకు తెలిసిన డాక్టర్‌తో నీ సమస్య గురించి మాట్లాడతా. అలాగే నిన్ను చూసి హేళన చేయవద్దని స్కూలు పిల్లలతో కూడా చెప్తా. ఇంత చిన్న విషయానికి నీవు బడి మానవద్దు" అంటూ రామును ఓదార్చారు సురేష్ మాస్టారు. మాస్టారు ఇచ్చిన ధైర్యంతో "థాంక్ యూ సర్" అంటూ ఉత్సాహంగా ఇంటికి వెళ్లాడు రాము.

- యం.రాం ప్రదీప్,
తిరువూరు, 94927 12836

చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న అంకెలను వరుసగా కలిపితే అందమైన బొమ్మ వస్తుంది. ట్రై చేయండి.



నేను గీసిన బొమ్మ

పాతూరి మోషే, 2వ తరగతి, ఎంపిపిఎస్, వానపాముల (హెచ్‌డబ్ల్యు) కృష్ణా జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఈ వార్తలు ఇంతటితో సమాప్తం!

'నమస్కారం. వార్తలు చదువుతున్నది.. మీ శాంతి స్వరూప్.. ఈ రోజు వార్తల్లోని ముఖ్యాంశాలు..' అంటూ 1980- 90 దశకాల్లో రాత్రి 7 గంటలకు దూరదర్శన్‌లో వినిపించే గొంతు మూగబోయింది. దూరదర్శన్ తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. అప్పట్లో ఆయన చదివే వార్తలను వీక్షించేందుకు టీవీల ముందు జనసందోహం కనిపించేది. ఇప్పటి తరానికి ఇది విడ్డూరంగా అనిపించినా ఆనాటి తరానికి అదో మధుర జ్ఞాపకం.

టెలివిజన్ స్క్రీన్‌మీద తెలుగు వార్తలు చదివేందుకు ఓ వ్యక్తి వ్యాఖ్యాతగా కనిపించడం అదే తొలిసారి. అలా మొదలైన శాంతి స్వరూప్ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు. మరెన్నో ప్రశంసలు. అవార్డులు, సత్కారాలు, సన్మానాలకైతే లెక్కే లేదు. ప్రజల గుండెల్లో అంతలా నిలిచిపోయిన ఆయన, నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. టెక్నాలజీ లేని కాలంలో ఓ అద్భుతానికి నాంది పలికిన గొప్ప దార్శనికుడిగా శాంతిస్వరూప్ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారు. టెలీ ప్రాంప్టర్ లేకుండా పదేళ్ల పాటు వార్తలు చదవడం మామూలు సంగతా మరి?!

కుటుంబం

శాంతి స్వరూప్ తండ్రి 1940ల కాలంలో అమెరికాలో ఇంజినీరింగ్ చదివారు. రోడ్ టెక్నాలజీ, సిటీ ప్లానింగ్‌లో ఎంఎస్ చేశారు. కృష్ణా జిల్లా నందిగామ తండ్రి స్వస్థలం. గుంటూరు జిల్లా బాపట్ల తల్లి స్వగ్రామం. దీంతో హైద్రాబాద్‌లో పుట్టి పెరిగినా శాంతిస్వరూప్ అచ్చమైన ఆంధ్రా తెలుగు మాట్లాడేవారు. ఆంధ్రవిద్యాలయంలో విద్యనభ్యసించారు. 'ఆ స్కూలు తొలి విద్యార్థిని నేనే' అని పలు ఇంటర్వ్యూలో చెప్పేవారు. స్కూలు విద్య నుండే నాటకాలు రాయడం, నటించడం ఆయన అభిరుచిగా ఉండేది. కాలేజీవిద్యకు వచ్చేసరికి, కవితలు రాయడం మొదలుపెట్టారు. ఇలా సాహిత్యరంగంలో తొలి అడుగులు వేసిన శాంతి స్వరూప్, ఆర్ట్ విద్యార్థి కాదు. సైన్స్ విద్యార్థిగా ఉత్తమ ప్రతిభ చూపేవారు.

చదువుకునే రోజుల్లో తను రాసిన ఓ కవిత గురించి ఆయన ఓ సందర్భంలో ఇలా చెప్పారు. 'నీళ్ల నిద్రలేచినట్లు.. అని నేను ఓ కవిత రాశాను. దానర్థం ఏంటంటే.. సాఫీగా సాగిపోతున్న ప్రవాహానికి అడ్డుగా ఓ రాయి వేసినప్పుడు అది దాని దిశను పక్కకు తిప్పుకుంటుంది. అదే రాయి, ప్రవాహం సాగకుండా అడ్డుపడుతుంటే మాత్రం.. దాన్ని తోసుకుపోయేలా ప్రవాహం తన వేగాన్ని పెంచుకుంటుంది. ఆ ఉధృతి పెరిగి పెరిగి, రాయిని అడ్డు తొలగించుకుంటుంది. అలాగే సమాజంలో కూడా బలహీన వర్గాలను అణచివేయాలని చూసినప్పుడల్లా ముందు తలవొంచుకున్నట్లు కనపడినా, ఒకానొక సమయంలో వారు ఆ అణచివేతను అణగదొక్కేలా చైతన్యవంతమౌతారు. ఆ దెబ్బకు సమాజంలో మార్పు వస్తుంది. అదే నా కవితలో చెప్పాను' అని తనలోని అభ్యుదయ భావజాలాన్ని ఓ చర్చలో ప్రస్తావించారు. అలాగే 'కొత్త దారి' అనే నాటకం రాసినప్పుడు ఎదురైన ఓ అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'రవీంద్ర భారతిలో ఆ నాటకాన్ని వేశాం. నేనే రాశాను. ఓ మధ్య తరగతి వ్యక్తి చాలా పిరికిగా జీవితాన్ని వెల్లదీస్తాడు. ఎదురు తిరిగితే సమాజం ఏమంటుందోనని భయపడతాడు. అతనిలో ధైర్యం నింపేలా, తన శక్తిసామర్థ్యాలు ఓ పాత్రతో తెలియజేసేలా నాటకం రాశాను. ఆ నాటకాన్ని ప్రముఖ కవి సి. నారాయణ రెడ్డి కూడా వీక్షించారు. మెచ్చుకున్నారు. అయితే అది విప్లవ రచనలా భావించి పోలీసులు నాటకం అయిపోయేంత వరకు అక్కడే ఉన్నారని, నా గురించి వాకబు చేశారని నాటకాన్ని వీక్షించిన ఎమ్మెల్యే నాతో చెప్పారు' అని ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. బలహీన వర్గాల గురించి ఆలోచించడం, వాళ్లల్లో చైతన్యం నింపిన యువకుడిగా శాంతిస్వరూప్ గురించి తెలిసినవాళ్లు చాలా అరుదు.

> సహచరి రోజారాణి నాట్యకారిణిగా ఎంతో ప్రతిభ చూపేవారు. దూరదర్శన్ రంగంలో కూడా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. స్నేహితురాలిగా మొదలై భాగస్వామిగా మారిన తన భార్య గురించి శాంతి స్వరూప్ చాలా గొప్పగా చెప్పేవారు. ఐఐటి చదివి, విదేశాల్లో స్థిరపడిన ఇద్దరు కొడుకుల గురించి ఎప్పుడూ గర్వంగా చెప్పేవారు.

ఆకాశవాణిలో ...

1970ల కాలంలో ఆకాశవాణిలో ఏడాది పాటు పనిచేశారు. వాణిజ్య ప్రసారాల వ్యాఖ్యాతగా ఎంతో ప్రతిభ చూపినా ఆయన దృష్టి అప్పటికి ఇంకా రాని దూరదర్శన్‌పైనే ఉండేది. ఆకాశవాణిలో పనిచేస్తూనే 'త్వరలో దూరదర్శన్ వస్తుంది. నేను అక్కడ పనిచేస్తాను' అని పదేళ్ల ముందే స్నేహితులతో చెప్పేవారు. 'ఇంగ్లీష్ సినిమాలు చూస్తున్నప్పుడు అందులో టీవీలు కనిపించేవి.

అవి మనదేశానికి కూడా వస్తాయని అనుకునేవాడ్ని. మన ప్రాంతంలో కూడా వాటిని వినియోగిస్తారని చెప్పినప్పుడు నా చుట్టూ ఉన్నవాళ్లు నన్ను పిచ్చివాడిగా చూసేవారు. ఆ తరువాత నా అంచనానే నిజమైంది. హైద్రాబాద్‌కి టీవీ వచ్చింది' అని ఆయన చెబుతున్నప్పుడు కళ్లల్లో మెరుపు కనిపించేది.

తణికెళ్ల భరణి, సుబ్బరాయశర్మ, సుందరం, కోటా శ్రీనివాసరావు, బాబూ మోహన్, తెలంగాణ శకుంతల, బ్రహ్మానందం తదితరులు టెలివిజన్ కార్యక్రమాల్లో పాల్గొన్న రోజులు కూడా ఆయనకి ఇప్పటికే గుర్తే. టెలివిజన్ ప్రారంభ కార్యక్రమాల్లో పలు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరువచేసే సంధాన కర్తగా శాంతిస్వరూప్ వ్యవహరించారు. ఆ తరువాత వార్తా కార్యక్రమాలు ప్రారంభించాల్సిన సమయానికి వ్యాఖ్యాత పోస్టుకు ఇంటర్వ్యూలు పిలిచారు. 'ఒక్క పోస్టుకు మొత్తం 25 మందిమి పోటీపడ్డాం. రేడియో న్యూస్ రీడర్లు, సినిమా వాళ్లతో పాటు నేను కూడా ఆ పోస్టుకు దరఖాస్తు చేశాను' అంటూ తన తొలినాళ్ల అనుభవాన్ని పంచుకున్నారు.

మొదటి వార్తా ప్రసారం..

'1983 నవంబరు 14న బాలల దినోత్సవంపైనే తొలి తెలుగు వార్తా ప్రసారం మొదలైంది. ఎన్‌టి రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన ఆ కార్యక్రమం గురించి తొలిసారి టెలివిజన్ తెరపై వ్యాఖ్యానించాను. దాని తర్వాత బాలల చలన చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రెండో వార్తగా వ్యాఖ్యానించాను. రాత్రి 7 గంటల నుండి ఓ పది నిమిషాలు మాత్రమే ఆ వార్తలు ప్రసారమయ్యాయి. అలా మొదటి వార్తా ప్రసారంలో రెండు వార్తలే చదివాను. ఆ తరువాత వాటి సంఖ్య 10కి పెరిగింది.

ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు వరదాచారి, పిఎస్‌ఆర్ ఆంజనేయశాస్త్రి, పి. రంగనాథరావు, దామోదర స్వామి, రామనాయుడు, ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ, వేమూరి వెంకట రమణ, పరకాల ప్రభాకర్ లాంటి జర్నలిస్టుల టెలివిజన్ అనుబంధాన్ని కూడా ఆయన ఓ సందర్భంలో గుర్తుచేసుకున్నారు.

ఇప్పుడే అందిన వార్త..

ప్రాంప్టర్ లేకుండా కంఠతా పట్టి వార్తలు చదివే శాంతిస్వరూప్, ప్రసారం మధ్యలో బ్రేకింగ్ న్యూస్ గురించి కూడా ప్రస్తావించేవారు. 'ఇప్పుడే అందిన వార్త' అంటూ ఆయన చదివే ఆ వార్తపై ప్రేక్షకులు ఎంతో ఆసక్తి చూపేవారు. 'అయితే ఓ సారి జరిగిన చిన్న పొరపాటు వల్ల చదవాల్సిన వార్త కాకుండా వేరే వార్త చదివాను. ఎన్‌టి రామారావు గారి భార్య బసవతారకం గారు మరణించారన్న వార్త అందించాల్సిన మా స్క్రిప్టు రైటర్ పేపరు తిప్పి ఇచ్చారు. దీంతో నేను అప్పుడే చదివిన వార్తను మరోసారి చదవాల్సి వచ్చింది. చదవాల్సిన వార్త మిస్ అయ్యింది. ఈలోపు టైం అయిపోయింది. అది నేను జీవితంలో మర్చిపోలేదు' అంటూ నాటి సందర్భాన్ని జ్ఞాపకం చేసుకున్నారు.

'టెలివిజన్ అద్దం లాంటిది. అది మనల్ని స్పష్టంగా చూపిస్తుంది. అంటే నిజాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ నేటి టీవీ రంగం అలా లేదు. కొత్త పుంతలు తొక్కుతోంది. వాస్తవాలు కనుమరుగవుతున్నాయి. అబద్ధాలు రాజ్యమేలుతున్నాయి' అని ఓ సందర్భంలో శాంతిస్వరూప్ మాట్లాడుతున్నప్పుడు సమాజం పట్ల బాధ్యత గలిగిన వ్యక్తి మనకు కనిపిస్తారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, నేటి తరానికి ఆయన అందించిన స్ఫూర్తి మాత్రం ఎంతో దార్శనికమైనది.

బిజెపి అవినీతికి బాటలు వేసిన ఎన్నికల బాండ్లు

సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి పెద్ద ఎత్తున ఆర్థిక మోసాలకు పాల్పడిందని సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. 'ది హిందూ' వార్తాపత్రిక పరిశోధనాత్మక కథనాన్ని ఎక్స్‌లో శుక్రవారం ఆయన షేర్ చేశారు.

హిందూ పత్రిక కథనాన్ని ఆయన ఉటంకిస్తూ , 2023 ఆర్థిక సంవత్సరంలో మొత్తం విరాళాలలో నాలుగింట మూడొంతులు 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం విరాళాలలో మూడింట రెండొంతులు బిజెపికి అందాయని అన్నారు. చాలా కంపెనీలు తమ ఆదాయానికి అనేక రెట్లు విలువైన బాండ్లను కొనుగోలు చేశాయి. ఇది మోదీ ప్రభుత్వ అవినీతికి తిరుగులేని ఉదాహరణ..

యాదచ్ఛికంగా, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 182 (సెక్షన్1) ప్రకారం, ఒక కంపెనీ గత 3 ఆర్థిక సంవత్సరాల్లో తన మొత్తం లాభంలో 7.5 శాతానికి మించి ఏ రాజకీయ పార్టీకి విరాళంగా ఇవ్వకూడదు. 2017 ఆర్థిక చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆ గరిష్ట పరిమితిని ఎత్తేసింది. అప్పుడే ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు.నివేదిక ప్రకారం, మొత్తం 55 సంస్థలు 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తమ లాభాల కంటే ఎక్కువ విరాళాలు ఇచ్చినట్లు తేలింది. సంస్థలకు గ్రాంట్‌ల మొత్తం మొత్తం %ఎ% 1993 కోట్లు, మరియు 69 శాతం లేదా %ఎ% 1377.9 కోట్లు 7.5 శాతం సీలింగ్ కన్నా ఎక్కువగా ఉన్నాయి. వీటిలో 71 శాతం విరాళాలు బిజెపికి మాత్రమే అందాయి. 2023-24లో ఇలాంటి 33 సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.1225.7 కోట్లు విరాళంగా అందించాయి. వీటిలో ఎక్కువ భాగం, 76.2 శాతం అంటే రూ. 933.8 కోట్లు బిజెపికే దక్కాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 28 కంపెనీలు గరిష్టంగా 7.5 శాతం కంటే ఎక్కువ సహకారం అందించాయి. సంస్థల మొత్తం విరాళాలు రూ. 767.3 కోట్లు, ఇందులో 57.8 శాతం అంటే 444.1 కోట్లు గరిష్ట పరిమితి కంటే ఎక్కువ. ఈ 767.3 కోట్ల రూపాయలలో 76.2 శాతం అంటే 585.3 కోట్లు బిజెపి జేబులోకి వెళ్లాయి.

హేమంత్ సోరెన్‌పై ఇడి చార్జిషీటు

న్యూఢిల్లీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చార్జిషీటు దాఖలు చేసింది. భూకుంభకోణంలో సోరెన్ రూ.600 కోట్ల మేర అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు చార్జిషీటులో పేర్కొంది. ల్యాండ్ మాఫియాలో సోరెన్ భాగమని, మాఫియాలో వచ్చిన అక్రమ ఆదాయాన్ని కలిగివున్నారని ఆరోపించింది. హేమంత్ సోరెన్‌కు చెందిన 8.86 ఎకరాల భూమికి సంబంధించి కీలక సమాచారం కలిగిన 44 పేజీల ఫైల్‌ను విచారణ సమయంలో ప్రతాప్ కార్యాలయంలో గుర్తించామని తెలిపింది. ప్రతాప్ సోరెన్‌ను బాస్ అని పిలిచేవారని చార్జిషీట్ పేర్కొంది. రాంచీలోని బార్గెన్ ప్రాంతంలో సోరెన్‌కు 8.86 ఎకరకాల అక్రమ భూమి, బిఎండబ్ల్యు కారు ఉన్నాయని వెల్లడించింది. సోరెన్‌తో పాటు రెవెన్యూ అధికారి భాను ప్రతాప్ ప్రసాద్, మరో ఇద్దరు ఉద్యోగులను నిందితులని తెలిపింది. 33 మంది సాక్షుల రికార్డులను సేకరించామని, వేలాది పేజీల పత్రాలను స్వాధీనం చేసుకున్నామని ఇడి చార్జిషీటులో తెలిపింది. హేమంత్ సోరెన్, రాంచీ మాజీ డిసి, ఐఎఎస్ అధికారి చవి రంజన్ సహా 16 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది.

ఉప్పల్‌లో సన్.. షైన్...

చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో హైదరాబాద్ ఘన విజయం

హైదరాబాద్: ఉప్పల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో గుజరాత్‌పై 31 పరుగుల తేడాతో నెగ్గిన సన్‌రైజర్స్.. శుక్రవారం చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నైను సన్‌రైజర్స్ బౌలర్లు కట్టడి చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 165పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ జట్టు 18.1 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 166పరుగులు చేసి గెలిచింది. ఉప్పల్ స్టేడియంలో టాస్ ఓడిన చెన్నైకు హైదరాబాద్ బౌలర్లు కళ్లెం వేశారు. పేసర్ భువనేశ్వర్ కుమార్ ఆదిలోనే షాక్ ఇచ్చాడు. డేంజరస్ ఓపెనర్ రచిన్ రవీంద్ర(12)ను ఔట్ చేశాడు. రచిన్ భారీ షాట్ ఆడబోయి మర్క్‌రమ్ చేతికి చిక్కాడు. దాంతో 25 పరుగుల వద్ద చెన్నై తొలి వికెట్ కోల్పోయింది. ఆ కాసేపటికే రుతురాజ్ గైక్వాడ్(26)ను షాబాజ్ అహ్మద్ వెనక్కి పంపాడు. 54 పరుగులకే రెండు వికెట్లు పడిన చెన్నైను రహానే(35), దూబే(45)లు ఆదుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 63 రన్స్ జోడించారు. ఆ తర్వాత జడేజా(31నాటౌట్), డారిల్ మిచెల్(15)లు ధాటిగా ఆడడంతో చెన్నై ఆ మాత్రం స్కోర్ చేయగలిగింది. దాంతో చెన్నై నిర్ణీత ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 165పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో కమిన్స్, నటరాజన్, ఉనాద్కట్, భువనేశ్వర్‌లు తలా ఒక వికెట్ పడగొట్టారు.

ఛేదనలో సన్‌రైజర్స్‌కు శుభారంభం దక్కింది. అభిషేక్ శర్మ(37; 12బంతుల్లో 3ఫోర్లు, 4సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. మరోవైపు హెడ్‌కూడా రాణించడంతో సన్‌రైజర్స్ 2.4ఓవర్లలోనే 46పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఆ తర్వాత మాజీ కెప్టెన్ మార్క్రమ్ (50; 36బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) అర్ధసెంచరీకి తోడు షాబాజ్(18) బ్యాటింగ్‌లో రాణించారు. చివర్లో క్లాసెన్(10), నితీశ్ రెడ్డి(14) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. దీంతో సన్‌రైజర్స్ జట్టు కేవలం 18.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. చెన్నై బౌలర్లు మొయిన్ అలీకి రెండు, తీక్షణ, దీపక్ చాహర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రచిన్ రవీంద్ర (సి)మార్క్రమ్ (బి)భువనేశ్వర్ 12, రుతురాజ్ గైక్వాడ్ (సి)అబ్దుల్ సమద్ (బి)షాబాజ్ అహ్మద్ 26, రహానే (సి)మార్కండే (బి)ఉనాద్కట్ 35, శివమ్ దూబె (సి)భువనేశ్వర్ (బి)కమిన్స్ 45, జడేజా (నాటౌట్) 31, మిచెల్ (సి)అబ్దుల్ సమద్ (బి)నటరాజన్ 13, ధోనీ (నాటౌట్) 1, అదనం 2, (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 165పరుగులు. **వికెట్ల పతనం:** 1/25, 2/54, 3/119, 4/127, 5/160 **బౌలింగ్:** అభిషేక్ శర్మ 1-0-7-0, భువనేశ్వర్ కుమార్ 4-0-28-1, నటరాజన్ 4-0-39-1, పాట్ కమిన్స్ 4-0-29-1, మార్కండే 2-0-21-0, షాబాజ్ అహ్మద్ 1-0-11-1, ఉనాద్కట్ 4-0-29-1.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: హెడ్ (సి)రవీంద్ర (బి)తీక్షణ 31, అభిషేక్ శర్మ (సి)జడేజా (బి)దీపక్ చాహర్ 37, మార్క్రమ్ (ఎల్‌బి)మొయిన్ 50, షాబాజ్ అహ్మద్ (ఎల్‌బి)మొయిన్ 18, క్లాసెన్ (నాటౌట్) 10, నితీశ్ రెడ్డి (నాటౌట్) 14, అదనం 6. (18.1 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 166పరుగులు. **వికెట్ల పతనం:** 1/46, 2/106, 3/132, 4/141 **బౌలింగ్:** దీపక్ చాహర్ 3.1-0-32-1, ముఖేశ్ చౌదరి 1-0-27-0, తీక్షణ 4-0-27-1, దేశ్‌పాండే 2-0-20-0, జడేజా 4-0-30-0, మొయిన్ 3-0-23-2, రచిన్ రవీంద్ర 1-0-3-0

ఐపిఎల్‌లో నేడు
రాజస్తాన్ × బెంగళూరు
వేదిక: జైపూర్; రా.7.30గం॥లకు

పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు : ఇసి

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ నమోదైన 266 స్థానాలను గుర్తించింది. తెలంగాణ సహా ఆయా రాష్ట్రాల్లోనూ జాతీయ సగటు (67.40) కంటే తక్కువ పోలింగ్ నమోదైంది. దీంతో ఈసారి అక్కడ ఓట్ల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఇసి ముందడుగు వేస్తోంది. సంబంధిత నియోజకవర్గాల సిబ్బందితో శుక్రవారం ఢిల్లీలో సమావేశమైన ఇసి అధికారులు.. ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు వ్యూహరచన చేశారు. 2019లో తెలంగాణ, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ-కశ్మీర్, ఝార్ఖండ్‌లలో పోలింగ్ శాతం.. జాతీయ సగటు 67.40 శాతంతో పోలిస్తే తక్కువగా నమోదైంది. మొత్తం 266 నియోజకవర్గాల్లో తక్కువ ఓటింగ్ నమోదు కాగా.. వాటిలో 215 గ్రామీణ, 51 పట్టణ ప్రాంత స్థానాలు ఉన్నాయి. పోలింగ్ శాతం పెంపు విషయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకూ ఒకే విధమైన వ్యూహం పనిచేయదని, సంబంధిత నియోజకవర్గాలకు అనుగుణంగా రూపొం దించాలని భారత ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ సూచిం చారు.

ప్రజలే స్వయంగా ముందుకొచ్చి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యే వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని సిఇసి చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల కల్పన, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లను భాగస్వామ్యం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల ఉదాసీనతపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను కూడా విడుదల చేశారు. లాజిస్టికల్ కార్యకలాపాల క్రమబద్ధీకరణ, ఓటర్లలో అవగాహనను పెంచేందుకు ఉద్దేశించిన 'సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్- ఎలక్టోరల్ పార్టిసిపేషన్' ప్రోగ్రామ్ తదితర అంశాలపై చర్చలు జరిపారు.

బర్త్ సర్టిఫికెట్‌లోనూ మత కోణం

- తల్లిదండ్రులిద్దరి మత వివరాలు విడివిడిగా పేర్కొనాల్సిందే!
- కేంద్ర హోంశాఖ ముసాయిదా నిబంధనల జారీ
- బిజెపి ప్రభుత్వ చేతిలో దుర్వినియోగమయ్యే అవకాశం

న్యూఢిల్లీ : ఇకపై బిడ్డ జననాన్ని నమోదు చేసే సమయంలో ఆ బిడ్డ తల్లిదండ్రులు విడివిడిగా తమ మతాన్ని నమోదు చేయాల్సిన అవసరం వుందని కేంద్ర హోంశాఖ రూపొందించిన ముసాయిదా నిబంధనలు పేర్కొంటున్నాయి. ఈ నిబంధనలను అమలు చేయడానికి ముందుగా రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ఆమోదించి, నోటిఫై చేయాల్సి వుంటుంది. ఇప్పటివరకు వున్న పద్ధతి ప్రకారం, జననాన్ని నమోదు చేసే సమయంలో కుటుంబం మతాన్ని మాత్రమే నమోదు చేసేవారు. ప్రతిపాదిత "ఫామ్ నెంబర్.1-బర్త్ రిపోర్ట్"లో బిడ్డ మతానికి సంబంధించి టిక్ మార్క్ పెట్టడానికి మాత్రమే ఒక కాలమ్ వుంది. ఆ కాలమ్‌ను ఇప్పుడు విస్తరించి తండ్రి మతం, తల్లి మతం విడివిడిగా నమోదు చేయాలి. జననాల, మరణాల నమోదు (సవరణ) చట్టం, 2023 కింద నమోదు చేసే జనన, మరణాల డేటా బేస్‌ను జాతీయ జనాభా రిజిస్టర్, ఓటర్ల జాబితా, ఆధార్ నెంబరు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆస్తి రిజిస్ట్రేషన్ వంటి వాటిని అప్‌డేట్ చేసేటపుడు ఉపయోగిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం ఆధారంగా తీసుకొచ్చే ఈ చట్టాన్ని అది దుర్వినియోగం చేసే ప్రమాదముంది. గతేడాది అక్టోబరు 1 నుండి అమల్లోకి వచ్చిన ఈ చట్టం ప్రకారం, దేశంలో నమోదయ్యే జననాల డేటా అంతా కేంద్రం వద్ద పోగుపడుతుంది. . ఈ వ్యవస్థ కింద జారీ చేసే డిజిటల్ జనన ధ్రువీకరణ పత్రాలు విద్యా సంస్థల్లో ప్రవేశం, ఉద్యోగ నియామకాలతో సహా వివిధ సర్వీసులకు పుట్టిన తేదీ, మతం రుజువును చేసేందుకు ఏకైక డాక్యుమెంట్‌గ ఇదా వుంటుంది. జనన, మరణాలు, దత్తతలు, మరణ కారణాన్ని తెలియచేసే మెడికల్ సర్టిఫికెట్‌లకు సంబంధించి ప్రస్తుతమున్న ఫామ్‌ల స్థానంలో కొత్త వాటిని తీసుకురావాలని కేంద్ర హోం శాఖ ప్రతిపాదించినట్లు ముసాయిదా నిబంధనలు పేర్కొంటున్నాయి.

రెండు భాగాలుగా సర్టిఫికెట్ :జనన నమోదు పత్రం రెండు భాగాలుగా వుంటుంది : ఒకటి లీగల్ సమాచారం, రెండోది గణాంక సమాచారం. తల్లిదండ్రుల మతానికి సంబంధించిన సమాచారం గణాంక సమాచారంగా వర్గీకరించబడుతుంది. లీగల్ సమాచారం వుండే భాగంలో ఆధార్ నెంబరు, తల్లిదండ్రుల మొబైల్ నెంబర్లు, ఇ మెయిల్ ఐడిలు వుంటాయి. అడ్రస్ బాక్స్ మరింత వివరంగా వుంటుంది. రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా, పట్టణం లేదా గ్రామం, వార్డు నెంబరు, లొకాలిటీ, ఇంటి నెంబరు, పిన్ కోడ్ సమాచారం వుంటుంది.

ఇజ్రాయిల్‌కు, అమెరికాకు ముప్పు తప్పదు

- టెహ్రాన్‌లో భారీ ప్రదర్శనలు

టెహ్రాన్‌లో రివల్యూషనరీ గార్డ్స్ నేతృత్వంలో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ

టెహ్రాన్ : సిరియా రాజధాని డమాస్కస్‌లో ఇరాన్ కాన్సులేట్ కార్యాలయంపై దాడికి పాల్పడి సీనియర్ కమాండర్లతో సహ పలువురు సైనిక సలహాదారుల మృతికి కారణమైన ఘటనకు తప్పకుండా ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ జనరల్ హుస్సేన్ సలామీ ప్రతిన చేశారు. ఆ దాడిలో మృతి చెందినవారి అంత్యక్రియల సందర్భంగా వేలాదిమంది టెహరాన్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. 'ఇజ్రాయిల్‌కు ముప్పు తప్పదు', అమెరికాకు ముప్పు తప్పదు' అని నినాదాలు చేశారు. టెహరాన్‌తో పాటూ పలు నగరాల్లో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ దాడిలో రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందినవారు ఏడుగురితో సహా మొత్తం 13 మంది చనిపోయారు. టెహరాన్‌లో ప్రదర్శకులందరూ టెహరాన్ వర్సిటీ వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ సలామీ ప్రసంగించారు. ఇజ్రాయిల్ జరిపిన ఈ దాడికి ప్రతీకారం తీర్చుకోకుండా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

బిజెపి నన్ను కొనలేదు : ప్రకాష్‌రాజ్

న్యూఢిల్లీ : తాను బిజెపిలో చేరుతున్నానంటూ వచ్చిన వార్తలను ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ ఖండించారు. 'ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ ఈ రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు బిజెపిలో చేరనున్నారు' అంటూ 'స్కిన్ డాక్టర్' పేరు మీద సోషల్ మీడియాలో ఓ ట్వీట్ పోస్టయింది. ఆ వార్తలను తోసిపుచ్చుతూ... 'వారు ప్రయత్నించారని నేను ఊహిస్తున్నాను. వారు నన్ను కొనుగోలు చేసేంత (సైద్ధాంతికంగా) ధనవంతులు కాదని గ్రహించి ఉండాలి. మీరు ఏమనుకుంటు న్నారు. ఫ్రెండ్స్..' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

కవితపై సిబిఐ విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం విధానం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు అనుమతి కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సిబిఐ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు న్యాయస్థానం సమ్మతించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నందున ఆమెను ప్రశ్నించే ఒకరోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68